ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 18, జులై 2023 | 16 పేజీలు

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం



4లో...

## చంద్రబాబు ఏజెంట్‌గా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు



- 24గంటలు విద్యుత్ ఇవ్వొద్దనడం సిగ్గుచేటు
- రాష్ట్రంలో రైతన్నలు సుభిక్షంగా ఉన్నారు
- రైతు సదస్సులో మంత్రి అజయ్

### రాహుల్ గాంధీ లీడర్ కాదు..

# రీడర్ మాత్రమే

చింతకాని, జూలై 17, ప్రభాతవార్త ః

కాంగ్రెస్ జాతీయ నాయకుడుగా చెప్పుకుంటున్న రాహుల్‌గాంధీ లీడర్ కాదని.. రీడర్ మాత్రమేనని రాసిపెట్టింది చదివి వెళ్ళి పోతారని అలాంటి వాళ్ళు దేశాన్ని పరిపాలించే సామర్థ్యం కలిగిన వ్యక్తులు కాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. చింతకాని మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా సోమవారం హాజరైనారు. రైతులకు కేవలం



2లో..



2లో..

## భద్రాచలంపై ఎందుకింత

# వివక్ష




- వరదల సమయంలో ఇచ్చిన హామీలను మరిచారా ...?
- రూ.100,రూ.1000 కోట్లు కాదు రూ.100లు కూడా భద్రాద్రి అభివృద్ధి వెచ్చించలే
- భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పాదెం వీరయ్య
- సీఎం కేసిఆర్‌పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని, భద్రాచలం డివిజన్‌లోని ముంపు ప్రాంత ప్రజలను ఉత్తుత్తి హామీలతో మోసం చేశారని సాక్ష్యాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిపై భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.



# రుణం.. అందేనా?

- పంట రుణాల చెల్లింపునకు అన్నదాతల ఊగిసలాట
- రైతులకు తప్పని బ్యాంకుల ఒత్తిళ్లు
- అయోమయంలో రైతులు
- కొత్త రుణాల కోసం తప్పని ఎదురు చూపులు

ఈ ఏడు వానాకాల సీజన్ మొదలు కావడంతో అన్నదాతలు ఇప్పటికే భూములు చదును చేసుకొని పంటల సాగుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పంట రుణాల కోసం పరుగులు పెడుతున్నారు. అయినా ఇప్ప టి వరకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయలేదు. దీంతో పంట రుణాలు చెల్లించాలా వద్దా అనే అను మానం లో ఉన్న జిల్లా రైతులకు ప్రస్తుత సాగు అగమ్యగోచరంగా మారి ంది. ఎన్నికల సమయంలో లక్ష వ రకు పంట రుణాలను మాఫీ చేస్తామని సీఎంహామీ ఇవ్వడంతో అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు.



2లో..




4వ పేజీలో...

### జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు

# మరువలేనివి

ఎన్నో మధుర జ్ఞాపకాలు, అనుభూతులతో వెళ్తున్నా :కలెక్టర్



3వ పేజీలో...

## భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ప్రమాదం

చిమ్నిపై నుంచి పడి కార్మికుడు మృతి

### ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్

2లో...



## రాహుల్‌గాంధీ లీడర్ కాదు.. రీడర్ మాత్రమే....

(మొదటి పేజీ తరువాయి..)



3గంటల విద్యుత్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి చేసి వ్యాఖ్యాల పట్ల రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కనీస రైతులు ఉపయోగించే విద్యుత్‌పై అవగాహన లేకపోవడం రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కనీస రైతులు ఉపయోగించే విద్యుత్‌పై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయం కావాల్సిన ప్రధానమైనది. విద్యుత్ అనే సంగతి కాంగ్రెస్ నాయకులు మరిచిపోయారన్నారు. రైతులకు నేడు కేసీఆర్ 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్లనే పంటలు విస్తారంగా పండుతున్నాయని ఆయన అన్నారు. గతంలో పక్క రాష్ట్రాల నుండి ధాన్యం దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అదేమీ లేకుండా మనమే ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసే స్థితికి చేరుకున్నామని ఆయన అన్నారు. గతంలో పక్క రాష్ట్రాల నుండి ధాన్యం దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని.... ఇప్పుడు అదేమీ లేకుండా మనమే ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసే స్థితికి చేరుకున్నామని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అన్ని విద్యుత్ సంస్థలు కలిపి సరఫరా చేసింది. కేవలం 7800మెగా వాట్స్ విద్యుత్ మాత్రమేనని కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 18వేల మెగా వాట్ల విద్యుత్ సరవరా చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ గతంలో మోటార్లకు ఆటో స్టార్టర్లు పెట్టుకునే దుస్థితి ఉండని ఎప్పుడు కరెంటు వచ్చేది. ఎప్పుడు పోయేదో తెలియని పరిస్థితిలో అనేక మంది రైతులు పాముకాటులకు గురై మరణించిన సంగతి తెలిసిందేనన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఆ దుస్థితి లేదని రైతులకు 24గంటలు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు.

సీలేరు పవర్ ప్లాంట్‌ను అప్పనంగా ఆంధ్రాకు అప్పజెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నన్నారు. రాష్ట్రంలో అనేక నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించేందుకు రూ. 30వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. మీకు దమ్ముంటే రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే మీ పార్టీ కండువా కప్పుకుంటానని, ఆనాటి ప్రతిపక్ష నేత జానారెడ్డి అసెంబ్లీ సభలో కేసీఆర్‌కు సవాల్లు విసిరారని అసెంబ్లీ సాక్షిగా 3నెలల వ్యవధిలోని రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ విచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ. 30లక్షల బోర్లు నడుస్తున్నాయని వాటిపై వ్యవసాయం చేస్తున్న రైతులు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు రైతు బిడ్డలం అన్నా ముసుగులో రాజకీయాలు చేస్తున్నారు తప్ప రైతులకు వరగబెట్టింది. ఏమీ లేదన్నారు. రేవంత్‌రెడ్డి నిసిగ్గుగా అసలు చంద్రబాబు ఏజెంట్‌గా కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నారని మీరు నిజమైన కాంగ్రెసా... చంద్రబాబు కాంగ్రెస్ ఎవ్వరు పార్టీ ఏదో తేల్చుకోవాలని ఆయన తెలిపారు. రైతు ఏడ్చిన రాజ్యం...

ఎద్దు ఎడ్చిన వ్యవసాయం చరిత్రలో ఎక్కడా నిలబడలేదని రైతులు ఏడిపంఇచన కాంగ్రెస్ పార్టీకీ అదే గతి పట్టిందన్నారు. వ్యవసాయ పండుగ చేసిన కేసీఆర్ పాలనను చూసి ఓర్వలేక ఈ తరహా విమర్శలకు కాంగ్రెస్ పార్టీ దిగిందని అన్నారు.

పల్లెల్లో రైతన్నలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేరుగా రైతుల కోసం ఏం చేస్తుందన్న విషయం ప్రతి రైతులకు చెప్పాల్సిన అవసరం టీఆర్ఎస్ కార్యకర్తలపై ఉందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్, నాయా గ్రామాల రైతు సమన్వయ సమితి కన్వీనర్లు టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంపై ఎందుకంత వివక్ష ..?

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకింత వివక్ష చూపుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి హోదాలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి వచ్చిన సమయంలో రూ.100కోట్లతో రామాలయ అభివృద్ధిని చేస్తానని అదేవిధంగా పట్టణంలోని అవసరమైన మౌళిక వసతులన్నీ కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ 8 సంవత్సరాలు పూర్తయిన అమలు కాలేదు. అట్టి హామీ అమలు చేయకపోగా గత సంవత్సరం జూలై నెలలో సంబవించిన వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ముఖ్యమంత్రి భద్రాచలం చేరుకుని అధికారులతో నివేదికలు తెప్పించుకుని ముంపు ప్రాంత వాసులకు ముంపు నుండి పూర్తి విముక్తి కల్పిస్తానని రూ.1000 కోట్ల ప్రత్యేక నిధులతో ఎత్తైన ప్రదేశంలో ఇండ్లు నిర్మించి ముంపు కాలనీ వాసులకు పునరావాసం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ విధంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడమే కాక విభజన అనంతరం ఉనికిని కోల్పోయి అనేక సమస్యలతో సతమతం అవుతున్న భద్రాచలంను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి, ముంపు ప్రాంతం బాధిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారానికై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను మరిచారా అని ప్రశ్నించారు. మాటమాటల్లో భాగంగానే నియోజకవర్గంలో 10 ఏండ్లలో పట్టుకుని 200 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కూడా కట్టివ్వలేదని మండిపడ్డారు. ఈఅనంతరం డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. కేసీఆర్ అబద్ధపు హామీలకు నేను జవాబుదారిగా ఉండాల్సి వస్తుందనే నేను పార్టీ మారటానికి ముఖ్య




కారణమని, ప్రజలను మోసం చేసే వారితో కలిసి నడువలేక కాంగ్రెస్ పార్టీలో చేరనని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌పై భద్రాచలం స్టేషన్‌లో స్టేషన్ హౌస్ అధికారికి లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేయుటకు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ హౌస్ అధికారి అందుబాటులో లేకపోవడంతో సబ్ ఇన్స్పెక్టర్ మధుప్రసాద్‌కు ఫిర్యాదు ను అందజేశారు. ఎమ్మెల్యే వీరయ్యతో పాటు టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేలా రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, అడవాల వెంకటేశ్వరరావు, బలుసు సతీష్, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేలా సుదీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎం.డీ.నవాబ్, సిద్ది గణేష్, కొత్త నిఖిల్, కారుమంచి సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్

సత్తుపల్లి-ప్రభాతవార్త

ప్రభుత్వం వరి పంటకు బదులుగా వాణిజ్యపంటలైన పామాయిల్ సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. వేంసూరు మండలంలోని కల్లూరుగూడెం గ్రామంలో కొత్తగా నిర్మింపతలపెట్టిన పామాయిల్ ఫ్యాక్టరీ ప్రదేశాన్ని ఆయన సోమవారం పరిశీలించిన సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడారు. గతంలో స్థలాన్ని స్వాధీనపరచుకుని ప్రహారీగోడ నిర్మించడం జరిగిందని, త్వరలో ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన కోసం వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. దీనివల్ల ఈ ప్రాంత పామాయిల్ రైతాంగానికి మేలు కలుగుతుందన్నారు. స్థానిక ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ప్రోత్సాహంతో ఈ మహత్తర కార్యం ముందుకు సాగుతున్నదన్నారు. రేగళ్లపాడు సమీపంలోని పామాయిల్ నర్సరీని కూడా ఆయన పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. ఆయన వెంట ఖమ్మం ఆయిల్‌ఫెడ్ డివిజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, అప్పారావుపేట మేనేజర్ కల్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంఎల్ఏ కి సత్కారం :

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ సలహామండలి సభ్యులుగా ఎన్నికైన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్రవెంకటవీరయ్య ను ఛైర్మెన్ కృష్ణారెడ్డి సత్కరించారు. స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరి.ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేష్, ఆత్మకమిటీ ఛైర్మెన్ వనమా వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రుణం అందేనా..?

ఖమ్మం, ప్రభాతవార్త

గతంలో దశల వారీగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఈసారి ఏకకాలంలో రూ.లక్ష రుణ మాఫీ చేస్తామని చెప్పిన బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిసెంబర్ 11, 2018లోపు పంట రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత రుణం తీసుకున్న రైతులకు మాఫీ వర్తించదని తెలుస్తోంది. అయితే లక్షలోపు రుణం మాఫీచేస్తే దాదాపుగా రైతులు లబ్ది పొందనున్నారు. కానీ ప్రభుత్వం ప్రకటనకు ముందేరుణం చెల్లిస్తే మాఫీ వర్తింస్తుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతునా న్నాయి. దీంతో రుణం చెల్లించేందుకు అన్నదాతలు వెనకడుగు వేయగా వానాకాలం సాగుకు కష్టాలు తప్పడం లేదు. ఈసారి రుణ ప్రక్రియ మరింత ఆలస్యం కావడంతో ఖరీఫ్ సాగుపై అయోమయం నెలకొంది. దీనికితోడు పెట్టుబడి సహాయం కూడా ఆలస్యమవుతుం డటంతో ఇప్పటికే విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు దుకాణాలకు చేరుకుం టున్న రైతులకు నానా అవస్థలు పడుతున్నారు. మాఫీపై కరువైన స్పష్టత, వానాకాలం సీజన్ ప్రారంభం కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రుణమాఫీపై స్పష్టత కరువైంది. అసలు ఏప్రిల్, మే మాసా లలోనే వానాకాలం రుణాలను అందజేస్తే రైతులు పంటల సాగుకు సిద్ధమవుతారు. ఎరువులు, విత్తనాల కోసం దుకాణాలకు బారులు తీరుతున్నా రైతులకు రుణమాఫీపై బ్యాంకులు ఎలాంటి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని చెప్పడంతో ఆందోళనకు గురవుతున్నారు. దీంతో రుణాలను రెన్యువల్ చేసేందుకు రైతులు వెనకడుగు వేయగా ప్రస్తుతం బ్యాంకు రుణాలు చెల్లించని పక్షంలో కొత్త రుణాలు ఇవ్వరని ఆందోళనకు గురవుతున్నారు. గతంలో కుటుంబంలో ఒకరికి మాత్రమే ఒకరికి మాత్రమే రూ.లక్ష వరకు రుణమాఫీ చేయగా ఈసారి నిబంధనలు ఎలా ఉంటాయోనని అధికారులు అన్నదాతల నివృత్తి చేయలేక తర్జన భర్జన పడుతున్నారు. వానాకాలం సాగు పనులు రైతులు ఇప్పటికే ప్రారంభించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో కనీసం ఫసల్ బీమా డబ్బులైనా అందుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం తన వాటా చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఫసల్ బీమా డబ్బులలో తన వాటా చెల్లించకపోవడంతో అన్నదాతలు వానాకాలం సాగుపై ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న రుణాలు చెల్లిస్తేనే ఈ యేడాది కొత్తరుణాలు ఇస్తామని స్పష్టం చేయడంతో ప్రైవేట్‌అప్పులు తెచ్చుకొని రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయక తప్పడం లేదు. మరో పక్షం రోజుల్లో విత్తనాలు విత్తుకునే సమయం ఆసన్నమవుతుండగా ఇప్పటికే రుతు పవనాలు సైతం అన్నదాతలను సాగువైపు సాగువైపు మళ్లించగా సాగు కష్టాలు తీరే మార్గం ఎపుడు దొరుకుతుందా అని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నదాతలు అంటున్నారు. రైతులు సాగుకు సన్నద్ధమవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.లక్ష రుణమాఫీ చేయకపోగా, రైతులకు ఫసల్ బీమా డబ్బులు మంజూరు కాకపోవడంతో అధిక వడ్డీలకు రుణాలు తీసుకువచ్చి సాగు పనులు ప్రారంభిస్తున్నారు. రుణం రాగానే అప్పు తీరుస్తామంటూ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. కొందరు రైతులైతే బంగారు ఆభరణాలను తాకట్టుపెట్టి మరీ పెట్టుబడులు పెడుతు న్నారు. అప్పు చేసే స్తోమత లేని చిన్న, సన్నకారు రైతులు మాత్రం రుణం వచ్చేవరకు సాగు పనుల జోలికి వెళ్లడం లేదు. ఎదురు పడ్డనే తలకు తమ గోడు చెపుతున్నా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడంలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేసు న్నారు. సకాలంలో రుణం చేతికి వస్తేనే సాగు పనులు ఊపందుకుంటాయని లేనిపక్షంలో అదనుదాటి పోతే అసలుకే మోసం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు సన్మానం

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 17 – ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై హైదరాబాద్‌కు వెళ్తున్న కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కొత్తగూడెం కౌన్సిలర్ తలుగు అనీల్ సన్మానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో నిలపడానికి ఆయన అహర్నిశలు కష్టపడి పనిచేశారని, రాష్ట్రంలో జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టారని అన్నారు.

## అధిక శ్రావణమాసం వల్ల ముత్యాలమ్మ తల్లికి పూజలు బంద్

పాల్వంచ, జూలై 17 – ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి అధిక శ్రావణమాసం సందర్భంగా ఈ నెల 18 నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు శూన్యమాసం రోజులు ఉన్నందున ముత్యాలమ్మ తల్లికి ఏ పూజా కార్యక్రమాలు జరుపబడవని నిర్వాహకులు గంగపురి నాగేశ్వరరావు తెలిపారు. వచ్చేనెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 13వ తేదీ వరకు నిజ శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి పూజలు చేయడం జరుగుతుందని అన్నారు.

# దుర్గారావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర పరామర్శ



**కల్లూరు, జులై 17, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలోని రామనగర్‌కు చెందిన కుంచాల దుర్గారావు (42) ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దుర్గారావు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, రై.స.స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కల్లి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బన వెంకటరత్నం, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, సైదా, నాయకులు పుచ్చకాయల సత్తిరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు సీహెచ్. కిరణ్, ఏనుగుల అంజి, రామవరపు ప్రసాద్, కుంచాల గురవయ్య, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, యంగల పెంటయ్య, భూక్యా రాము నాయక్, తడికమళ్ళ సామేలు, తిరుపతి భిక్షం, కృష్ణ, వెంకటేశ్వర్లు, కుంచాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక: ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, జూలై 17:**

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమ నూరు మండలం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజ కవర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, దోరేపల్లి అంజయ్య, చెట్టిపల్లి రమేష్ చేరగా కార్యక్రమంలో తిరుమలగిరి అధ్యక్షులు పిడిగం నాగయ్య, పెద్దిరాజు, బూడిద హరికృష్ణ, సలీం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి గుట్టపై అమావాస్య పూజలు



**చిట్యాల రూరల్, జూలై 17 ప్రభాతవార్త**

కలియుగాబ్ది 5125 శాలివాహన శకం 1945 ఉత్తర – దక్షిణాయణం గ్రీష్మ రుతువు శుభకృత్ నాయక సంవత్సరం ఆషాడ మాసం బహుళ అమావాస్యను పురస్కరించుకుని సోమవారం చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర గుట్టపైన దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రాగిచేడు జయంత్‌కుమార్ ఆలయంలోని రామలింగేశ్వరస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయ కులతో పాటు సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లోని పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వారికి స్వామి వారి వేద ఆశీర్వచనాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనుముల నాగభూషణం చారి, బుస్సు యాదయ్య, నాయకులు అనంతుల నర్సింహ, చెరుకు వెంకటేష్, నమ్ముల నరేందర్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

**బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**



**కేతేపల్లి జులై 17, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ వేతనాలు ఉద్యోగ,పర్మినెంట్ చేసి పెంచాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాభైవేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లు వివిధ కేటగిరిలో పనిచేస్తున్నా పనికి తగ్గ వేతనాలు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు నిర్వహించాలని కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని అమలుచేస్తుంది. గ్రామంలో చెత్త చెదారం, జంతు కళేభరాలు, కుళ్ళిపోయిన శవాలను తొల గిస్తూ మురికికాల్వలను వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికు లందరికి కనీస వేతనం రూ. 19,500లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, ఆరోగ్య భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల అధ్యక్షులు ఎర్ర విజయ్, సునీత, వంటపాక సుదర్శన్, నూరారావు నవీన్, వంటెపాక శివ, రాజు, పారిశుద్ధ్య కార్మికులు సైదులు, తానేష్, కేశవులు, దిలీప్, గుర్వమ్మ, నరేందర్, జానయ్య, వెంకటేశ్, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేత

**చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని 9వ వార్డులో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న సామ పద్మమ్మ ప్రమాదవశాత్తు కాల్ విరిగిన చికిత్స పొందుతున్న ఎండి యాకూబ్ భీలకు చిట్యాల సత్యసాయి సేవా సంస్థ భజన మండలి వారు నిత్యావసర సరుకులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్యయ్య, భజన మండలి సభ్యులు మేడిశెట్టి యూన్సీ, జ్యోతి, మేడిశెట్టి అంజయ్యలు పాల్గొన్నారు.

# రైతు భరోసా యాత్ర

**కేతేపల్లి జులై 17, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా జిల్లాల ఇంచార్జిలతో రైతు భరోసా యాత్ర పేరుతో రైతులకు 24/7 గంటల ఉచిత విద్యుత్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, రైతు భీమా వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీవంటి కాంగ్రెస్ పథకాలను రైతులకు తెలియజేస్తూ సమావేశాలు నిర్వహిస్తూ కిసాన్ కాంగ్రెస్‌ను బలోపేతానికి పర్యటిస్తున్నామని అలుగు బెల్లి మహేందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డానియల్ గట్టయ్య, శ్రీను, తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రమాదం

## -చిమ్నిపై నుండి పడి కార్మికుడు మృతి

**మణుగూరు క్రైమ్,జూలై 17 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చిమ్నిపై నుండి పడి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందాడు. తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం బిటిపిఎస్‌లో బీహార్‌కు చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు సచిన్ మెహతా (22) పవర్ ప్లాంట్‌లోని చిమ్నిపైకి ఎక్కి మరమ్మతులు నిర్వహిస్తున్న క్రమంలో పట్టుతప్పి అక్కడి నుండి కింద పడటంతో తలకు దెబ్బ తగిలి తీవ్ర రక్తస్రావంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మణుగూరు పోలీసులు,సిఐ ముత్యం రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాలి



**వైరా,జూలై17,ప్రభాతవార్త:**

తల్లిదండ్రుల పట్ల వృద్ధాపనయంలో పిల్లలు వారికి అండదండలుగా ఉండాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు తెలిపారు. సోమవారం వైరా మండల గొల్లపూడి వృద్ధాశ్రమంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ చెరుకూరి చిన్న పద్దయ్య, సుగుణమ్మ జ్ఞాపకార్థం వారి అల్లుడు, కుమార్తె కాపా వీరభద్రరావు, వరలక్ష్మి సహకారంతో వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన వితరణ చేసిన సందర్భంగా అన్నదాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, కాపా వీరభద్రరావు, ఆశ్రమ నిర్వాహకులు నర్సింహారావు, విజయ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి ఇంటిపై దుండగుల దాడి





**తిరుమలాయపాలెం, జూలై 17, ప్రభాతవార్త :**

మండలంలో ఓ ఛానల్ ఓ పత్రికల్లో పని చేస్తున్న దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడోపట్ల సతీష్ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి కారు అద్దాలు ఇంట్లో సామాన్లు ధ్వంసం చేసిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సమయంలో నిద్రిస్తున్న సమయంలో లోపలికి వచ్చిన దుండగులు శబ్దం చేయడంతో నిద్రలేవగా పారిపోయారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తూ ఇటీవల కాలంలో పత్రికా ఛానల్‌లో చేరి న తన ఎదుగుదలను ఓర్వలేక కొందరు ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. సతీష్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దమ్మాయిగూడెం లోని ఇంటిని పరిశీలించారు. నింధితు లను త్వరలోనే గుర్తిస్తామని పోలీసులు తెలిపారు.

# జగదీష్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి నాయకత్వంలో గెలుపు తథ్యమని బిఆర్ఎస్ నాయకులు కూనూరు సంజయ్‌దాస్ అన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వేములవాడ రాజన్న దేవాలయంలో రుద్రాభిషేకం చేసి కోడె మొక్కును సమర్పించారు. వెల్దుర్తి రాజు చారి, ఆరూరి కృష్ణలు ఉన్నారు.




## జీపీ కార్మికుల భిక్షాటన

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 17 ప్రభాతవార్త :*



తమ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మికుల జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసి వారికి 19వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. అదేవిధంగా జీపీలో పనిచేసే కారోబార్లను, బిల్‌కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈనెల 21వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కొడెపాక శ్రీనివాస్, కందాలోజు రాజు, జగన్నాథం, నాగరాజు, ఎండి.సలీం, చిరంజీవి, కాసాని పెద్దలు, రాంచందర్, రాజు, లాజర్, బోసు రాజు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థి గెలుపుకు యూత్ కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలి

*పాలకుర్తి, జూలై 17 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని రెడ్డిగార్డెన్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ నియోజకవర్గానికి దయాకర్‌రావు చేసిందేమి లేదని మండలకేంద్రంలో ఒక ఇంటర్ కాలేజీ డిగ్రీ కాలేజీ లేదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగాల సందీప్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, సురేష్‌నాయక్, మాచర్ల ప్రభాకర్, యాకేష్‌రెడ్డి, ముద్దసాని సురేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, కడుదూరి ప్రభాకర్, యాకేష్ అనిల్, సంపత్, మహ్మద్, నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు మరువలేనివి

**- ఎన్నో మధుర జ్ఞానపకాలు... అనుభూతులతో వెళ్తున్నా**

**- బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు ఆత్మీయ సమ్మేళనం**

**- చివరిసారి ప్రసంగించిన కలెక్టర్ అనుదీప్**




*కొత్తగూడెం, జూలై 17 - ప్రభాతవార్త:*

జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు



మరువలేనివని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నందున ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి సారిగా ఆయన ప్రసంగించారు. ఎన్నో మధుర జ్ఞాపకాలు, అనుభూతులతో వెళ్తున్నట్లు చెప్పారు. ఈ జిల్లా ఇచ్చిన మధురానుభూతులు మరువలేనివని, 2018లో శిక్షణ కలెక్టర్ పోస్టింగ్ ఇచ్చారని, చాలా దూరం వచ్చారని అనుకున్నానని, నాలుగు సంవత్సరాల్లో ఎన్నో నేర్చుకున్నానని అన్నారు. రజత్‌కుమార్ షైనీ, ఎంవీరెడ్డిల దగ్గర పనిచేయడం నాకు చాలా ఉపయోగపడినట్లు చెప్పారు. క్లిష్టమైన సమస్యలు వచ్చినప్పుడు జేసీ సలహాలు, సూచనలు ఉపయోగపడ్డాయని అన్నారు. పోడు సమస్య పరిష్కారానికి పీవో, డీఎఫ్‌వో సహకారం మరువలేనిదని అన్నారు. ఎస్పీలు సునీల్‌దత్, వినీత్ సహకారం కూడా మరువలేనిదని అన్నారు, విధుల నిర్వహణలో సిబ్బంది అద్భుతంగా పనిచేశారని, ఎన్నో సంవత్సరాలు సమస్యలు పరిష్కరించబడినట్లు చెప్పారు. సైనికుల్లా చాలా అద్భుతంగా పనిచేశారని, వాళ్ల పని కాకపోయినా బాధ్యతగా పనిచేశారని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో పనిచేశారని అన్నారు. గోదావరి వరదల్లో భాగా పనిచేశారని, మారుమూల జిల్లాకు అవార్డులు తెచ్చిపెట్టారని అన్నారు. మున్సిపల్‌లో అబ్బుతమైన పనులు చేసి పట్టణాన్ని హరిత శోభతో నింపారని




అన్నారు. ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల సహకారం అందించి మంచి మంచి పనులు చేసినట్లు చెప్పారు. మీడియా సహకారం చేసిన



మంచి పనులు గుర్తించి ప్రజలకు సమాచారం అందించారని అభినందించారు. మౌళిక సదుపాయాలు గణణీయంగా పెంచారని, సమర్ధవంతంగా పనిచేయడంలో మీ అందరి సహకారం మరువలేనిదని అన్నారు. మా సతీమణి నా దిక్సూచిలా భార్య కంటే ఎక్కువగా స్నేహితురాలిగా సహకారం అందించారని అన్నారు. నా కొడుకు మన్యం బిడ్డేనని అన్నారు. తల్లిదండ్రులు నేర్పిన సిద్దాంతాలు అవే గైడ్ ఉపయోగపడుతున్నాయని చెప్పారు. భద్రాద్రి రాముడికి ఎప్పటికీ రుణపడి ఉంటానని, పరిపాలనలో ఓనమాలు నేర్పిన ఈ ప్రాంతానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ దంపతులను సన్మానించారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా



తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్‌కు చెందిన కొల్లూరి విశ్వభాను రూ.50వేల విరాళాన్ని అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈమె దర్శనానంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అదికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో



వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే :భట్టి





**ఎర్రుపాలెం, ప్రభాతవార్త :**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర అనంతరం తొలిసారి మధిర నియోజకవర్గానికి సోమవారం వచ్చిన సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క విచ్చేసారు. దీంతో భారీ ఎత్తున ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఎదురు వచ్చి మండల శివారులో హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. యువకులు భారీ బైక్ ర్యాలీని ఎర్రుపాలెం నుండి రాజులదేవరపాడు వరకు నిర్వహించారు. కాంగ్రెస్ అభిమానులు దారి పొడువునా పూల వర్షం కురిపించారు. మల్లు భట్టి విక్రమార్క స్వయంగా బైక్ నడుపుతూ క్యాడర్‌ను ఉత్సాహపరిచారు. ముందుగా ఎర్రుపాలెం మండలంలో జరుగుతన్న పంచాయతీ కార్మికుల సమ్మెకు భట్టి విక్రమార్క మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ .. భారత ప్రభుత్వం చేసిన లేబర్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని, పంచాయతీ కార్మికులు అడుగుతున్న కనీస వేతనం ఇవ్వాలని, పని సమయాలు కూడా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేను పాదయాత్ర చేస్తూ రాష్ట్ర మొత్తంలో దారి పొడువునా చాలా సమస్యలు చూస్తూ వచ్చానని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు గత 12 రోజులుగా చేస్తున్న ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. నేను చాలా సమస్యల మీద అసెంబ్లీ వేదికగా ప్రస్తావించానని, అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. మీ సమస్యలపై ఈ ప్రభుత్వం మీద పోరాటం చేస్తానని, వారు తీర్చుకుంటే నాలుగు నెలల ఓపిక పట్టండి .. మరో నాలుగు నెలల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, ఆ ప్రభుత్వంలో మీ న్యాయమైన కోరికలు ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంపద, వనరులు

# ప్రజలకే చెందెలా ఇందిరమ్మ పాలన తెస్తాం: భట్టి

*-తెలంగాణ సాధించుకున్నా నెరవేరని ప్రజల ఆకాంక్షలు-ప్రజాసమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ఎజెండగా ఎన్నికల్లోకి*
*ప్రజా నాయకుడంటే 'చిల్లర' మాటలు చెప్పడం కాదు-మధిర, ఖమ్మం జిల్లా ప్రజలు తలదించుకునేలా ఏనాడూ చేయను*

### ఆత్మీయ సభలో మధిర ఎమ్మెల్యే సిఎల్‌పినేత భట్టి భావోద్వేక మాటలు

**మధిర,జూలై17ప్రభాతవార్త**

రాష్ట్రంలోని సంపదను, వనరులను ప్రజలకు మాత్రమే దక్కేలా తెలంగాణ ప్రజలు కలలుకన్న ఆకాంక్షలను నెరవేర్చేదిశగా రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యాన్ని స్థాపించి పాలనను అందిస్తామని సిఎల్‌పినేత, మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం,మధిర మండలాలలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పీపుల్స్‌మార్చ్‌యాత్ర విజయవంతం అనంతరం వచ్చిన ఆయనకు ఆత్మీయస్వాగత కార్యక్రమాలను ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఆయన భావోద్వేక ప్రసంగం చేసారు. తాను తెలంగాణ ప్రజల ఆకాంక్షలను





నెరవేర్చేందుకు సోనియమ్మ ఇచ్చిన హామీ మేరకు ఉపసభాపతిగా శాసనసభా తీర్మాణాన్ని చేసే సందర్భంగా ఎంతో ఆలోచన చేసానన్నారు. వెనుకబాటుకుగురైన ఈప్రాంతం ప్రత్యేకరాష్ట్రంగా మారితే నీళ్ళు,నిధుల,నియాకమకాలు దక్కి సుభిక్షంగా మారుతుందని ఆశించానన్నారు. కాని నేడు నా పాదయాత్రలో నడిచిన ప్రతి ప్రాంతంలో తీవ్ర దుర్భిక్షపరిస్థితులను ఎదుర్కొంటున్న ఆదివాసీలు,గోండులు, కూలీలు, మహిళలు,రైతులు, నిరుద్యోగులు,విద్యార్థుల పరిస్థితిని చూసి తొమ్మిదిన్నరేళ్ళుగా అధికారపార్టీ పాలకుల నిర్లక్ష్యానికి ఏవిధంగా అన్యాయం అవుతున్నారో ప్రత్యక్షంగా చూసానన్నారు. స్వాతంత్ర్యంరాకముందు నాటి పరిస్థితులను తలపించేలా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆగడాలు, ప్రశ్నించేవారిపై వారు చేస్తున్న దౌర్జన్యాలు,అక్రమకేసులు ప్రజల్లో భయాందోళనకు కారణంగా మారాయన్నారు. కనీసవసతులు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని, కూలీనాలి చేసి కష్టించి పిల్లలను ప్రయోజకులను చేయాలనున్న ఎంతోమంది తల్లుల ఆకాంక్షలను ఈప్రభుత్వం 'ప్రశ్నాపత్రాల'లీకులు, ఉద్యోగావకాశాలు కల్పించని స్థితిలో ఉన్నతవిద్యనభ్యసించిన ఎందరో యువకులు ఉపాధికూలీలుగా మారారన్నారు. విద్యావంతురాలైన జాతీయస్థాయిలో క్రీడాకారిణిగా ఉన్న ఓదళిత యువతి జీవనోపాధికోసం గోలిసోడాలు అమ్ముకుంటున్న దీనస్థితి తెలంగాణలో నెలకొన్నదని స్వీయ అనుభవపు ఆవేదనను వ్యక్తంచేసారు. రాష్ట్రంలో ప్రజలసమస్యలపై చిత్తశుద్ధిలేకుండా పోయిందని, కృష్ణా,గోదావరి జలాలను సద్వినియోగం చసుకున్న పరిస్థితితులు లేవని, ప్రాజెక్టుల పరిస్థితి ఉమ్మడిరాష్ట్రంలో ఉన్న పరిస్థితిలోనే ఉన్నాయని తెలిపారు. తెలంగాణ సంపదను, వనరులను దోచుకుంటూ రాష్ట్రంలో 'బాంచెన్‌దొర' అనేరీతిన దొరల పాలన సాగిస్తున్న పాలకులకు బుద్ధిచెప్పడం కోసం తన పాదయాత్రలో ప్రతి అడుగు ఓ సమస్యల జ్ఞాపకంగా ఉన్నదని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఇందిరమ్మప్రభుత్వాన్ని పాలనను అందించేందుకు కృషిచేస్తామన్నారు. దేశంలోని ప్రజల సమస్యలను తెలుసుకోవడం లక్ష్యంగా సాగిన రాహూల్‌గాంధి హాత్‌సేహాత్‌జోడో యాత్రలో అడుగేస్తూ ఎఐసిసి ఆదేశాలతో మధిర ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా తనకిచ్చిన గౌరవానికి తగ్గట్లుగా కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధిగా పీపుల్స్‌మార్చ్‌యాత్రద్వారా ప్రజలవద్దకు పంపిందని తెలిపిన ఆయన ప్రజలకోసం కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధిగా తాను రాష్ట్రంలో తిరుగుతుంటే కొంతమంది నేను కనిపించడం లేదని చిల్లర ప్రచారాలు చేసారని, రోజు టివిల్లో, ప్రచారమాధ్యమాల్లో ప్రజలు చూసారని, వీరికి కళ్ళుకనిపించలేదా అని విమర్శచేసారు. ప్రజానాయకుడంటే చిల్లరమాటలు చెప్పడం కాదని,సమస్యలపరిష్కారం కోసం పనిచేసి వారి మనసులో స్థానం పొందాలని, ఇలాంటి ఛీప్ మాటలు మాట్లాడితే చులకనవడం తప్ప విలువలుండవని హితవుపలికారు. తాను మధిరప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఈవిధమైన గౌరవాన్ని పొందుతున్నానని, ఈప్రాంత అభివృద్ధి,ప్రజలసమస్యల పరిష్కారం,సంక్షేమం తన లక్ష్యమన్న భట్టివిక్రమార్క, మధిరతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తలదించుకునే పని,పరిస్థితిని కాని ఎన్నడూ రానివ్వనన్నారు. దెందుకూరునుండి భారీ మోటారుసైకిల్ యాత్రతో ఉరేగింపుగా తోడ్కొని వచ్చిన శ్రేణులు ఆయనను గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లానాయకులు జావెద్, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బుల్లెట్‌బాబు, రాయల నాగేశ్వరరావు, బొక్కాకృష్ణవేణి, జడ్పీటిసి సుధీర్, మిర్యాలరమణ, యన్నంకోటేశ్వరరావులతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.




## మల్టీపర్పస్ వర్కర్స్‌కి కాంగ్రెస్ ఆర్థిక సాయం



**బోనకల్ ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న మల్టీపర్పస్ వర్కర్స్‌కి సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. మధ్యాహ్నం భోజనంకి ఆర్థిక సమాయంగా రూ.5వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి బంద నాగేశ్వరరావు, జడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి అడ్డుగా విస్తరిస్తున్న సర్కార్ కంప



**బోనకల్ ప్రభాతవార్త:**

జానకిపురం నుండి మధిర రోడ్డుకి వెళ్లే నేషనల్ హైవే రోడ్డుకి ఇరువైపులా సర్కారు కంప బాగా విస్తరిస్తున్నందు వల్ల వాహనదారులకు మూల మలుపుల వద్ద దారి సరిగా కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్డుకి విస్తరించి ఉన్న కంచెను వెంటనే నరికించాలని, జానకిపురం సోషల్ మీడియా కన్వీనర్ కుక్కల కోటేశ్వరావు ఆర్ అండ్ బి అధికారులను డిమాండ్ చేశారు.

## రామనాధాన్ని కలిసిన పైడిపల్లి



**బోనకల్ ప్రభాతవార్త:**

మధిర నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనాధంని ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్, మండల కాంగ్రెస్ నాయకులు రామనాధంని వారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి కిరణ్‌కుమార్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి కార్మిక వృత్తిపై యువకులకు అవగాహన



**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామంలో గత నాలుగు రోజులుగా గీత వృత్తిపై అవగాహన కల్పిస్తూ నూతనంగా సభ్యత్వాలు నమోదు చేసుకొనుటకు యువకులకు ట్రైనింగ్ కార్యక్రమం తాటి చెట్లు ఎక్కడం దాని ద్వారా ఉపాధిని పొందే అవకాశం ఉందని గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం యువకులకు తెలియజేశారు. తాటి చెట్టుఎక్కడానికి కావాల్సిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుల పాపారావు, మంద సైదులు, మరీదు రామారావు, మరీదు రోశయ్య, నర్సింగులు, నరేష్, మరీదు హరికృష్ణ, బండి గోపి, ఆలపాడు గీత కార్మిక యువకులు పాల్గొన్నారు.




## ములకలపల్లిలో జీపీ కార్మికుల రాస్తారోకో

ములకలపల్లి, జూలై 17 (ప్రభాతవార్త) :



పంచాయతీ కార్మికులు ములకలపల్లి బస్టాండ్ సెంటర్‌లో సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం చర్చలు జరపాలని సోమవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ 12 రోజులుగా రాష్ట్రంలో సమ్మె జరుగుతుంటే ప్రభుత్వం చలనం లేకుండా నిద్రపోతుందని, గ్రామాల్లో పారిశుధ్యం పడకేస్తుందని, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ఇది తెలిసినా అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రగతిభవన్ ముట్టడి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, జేఏసీ నాయకులు చిక్కుల శ్రీను, రాంబాబు, సత్యనారాయణ, సురేష్, కేశవులు, సత్యం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

జూలూరుపాడు, జూలై 17 - (ప్రభాతవార్త):



మండలాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్‌లకు ఎఫ్ఏలు వినతి పత్రాలు అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరింప చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో మూడ్ రమేష్, గుగులోత్ హరికృష్ణ, బానోత్ వీరభద్రం, గుగులోత్ నగేష్, ధర్మసోత్ రవి, జగదీష్, లక్ష్మి, నాగమణి, నరేష్‌లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు సన్మానించిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జూలై 17 - (ప్రభాతవార్త):

హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చేసిన కృషిని అభివర్ణించారు. మంచి నిబద్ధత కలిగిన కలెక్టర్ అనుదీప్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వం

**- రైతు సమ్మేళనంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్**



జూలూరుపాడు, జూలై 17 - (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని నర్సాపురం గ్రామ పంచాయతీలో రైతు వేదికలో తెలుసుకో రైతన్న, మూడు గంటల కరెంట్ ఇచ్చేకాంగ్రెస్ కావాలా... మూడు పంటలకు నీరు అందించిన కేసీఆర్ కావాలా... అంటూ ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వంలో ఒడిలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని, అది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ప్రతీ కుటుంబానికి కేసీఆర్ పెద్ద కొడుకు అయ్యారని, రైతు వ్యవసాయాన్ని పండుగలా చూసుకుంటుంటే 24 గంటల కరెంట్ దండగా అని కాంగ్రెస్ నాయకులు అనడం ఎంత వరకు న్యాయమని అన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి కూడా తెలంగాణ ప్రభుత్వమే రావాలని, పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సైనికుడై కృషి చేయాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

సుజాతనగర్, జూలై 17 - (ప్రభాతవార్త):



బీఎస్పీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, జనాభాలో 85 శాతానికి పైగా ఉన్న బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి సుజాతనగర్, సీతంపేట బంజరలో ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. బీఎస్పీతోనే బహుజనుల జీవితాలు బాగుపడుతాయని, నేటి అగ్రవర్ణ పార్టీలు అణగారిన ప్రజలకు ఒఒగూరేది ఏమీ లేదన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే బహుజనులకు విద్య, వైద్య రంగాల్లో మార్పులు వసానతయని అన్నారు. ప్రతీ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేసానతమని, మండల కేంద్రాల్లో కార్పోరేట్ స్థాయి వైద్య శాలలు ఏర్పాటు చేసి ఉచిత వైద్యాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యమ్రంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, మండల అధ్యక్షుడు గుండేటి ఆదినారాయణ, రాంబాబు, అజ్మీరా రాజేష్, భూక్యా కళ్యాణ్‌లో పాల్గొన్నారు.



## కొత్తగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

**- టిక్కెట్ ఎవరికి ఇచ్చానా కలిసి పనిచేద్దాం**

పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురరం ఖాయమని, టిక్కెట్ ఎవరికీ ఇచ్చినా కలిసి పనిచేద్దామని, గ్రూప్ రాజకీయాలు వద్దు... కాంగ్రెస్ పార్టీ గెలుపే మన లక్ష్యం.. సమర్థులు మౌనంగా ఉంటే అసమర్థుల రాజ్యాన్ని ఏలుతారని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీ దంతెలబోర, బంజిగుండ, దంతెలబోర ఎస్సీ కాలనీ ముఖ్య కార్యకర్తల సమావేశం దంతెలబోర గ్రామంలో కాకర్ల మల్లయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని, కొత్తగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మన ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో చారీ, రవి, జోషి, ప్రసాద్, రాము, సతీష్, రమేష్, పిచ్చిరెడ్డి, పెద్దరెడ్డి, గణేష్, మోహన్‌రెడ్డి, రమేష్ , కొర్రా రాజులు, లక్ష్మణ్ రాజు, నవీన్, పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెకు ఇందిరమ్మ బాటలో జడ్పీటీసీ సున్నం

ములకలపల్లి, జూలై 17 (ప్రభాతవార్త) :



ములకలపల్లి మండలంలోని తాళ్లపాయ పంచాయతీలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి పల్లెపల్లెకు ఇందిరమ్మ బాట కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వీకే.రామవరం, పూసుగూడెం, సీతారాంపురం, మాధారం, గుట్టగూడెం పంచాయతీల్లోని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి పంచాయతీ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే అమలుచేయాల్సిన అంశాలను వివరించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఆడపిల్లలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్, ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల వరకు ఉచిత చికిత్స, అమరుల తల్లిదండ్రులకు రూ.25వేల పింఛన్, అమరుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, వెనుకబడిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, 18 ఏళ్లపైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రికల్ స్కూటర్, రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేల పంట పెట్టుబడిసాయం, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేల సాయం, ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదికే 2లక్షల ఉద్యోగాలు, పోడు సాగుదారులందరికీ పోడు పత్రాలు, రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రత్నభూషణం, పాలకుర్తి సుమిత్, పామర్తి కృష్ణారావు, ఎండి.అంజుమ్, పుష్పాల హనుమంతు, బూరుగుపల్లి పద్మశ్రీ, ఎస్‌కె. ఖాదర్‌బాబా, మేడిశెట్టి సూరయ్య, పసుపులేటి సూరయ్య, పసుపులేటి గణపతి, పలగాని శోభనాద్రి, సెనగపాటి సీతారాములు, పిడియాల వెంకటేశ్వర్లరావు, మడకం నర్సింహారావు, సంగం సక్కుబాయి, సున్నం సురేష్, నీలం రామారావులతో పాటు పలు పంచాయతీల్లోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం

## - విలేఖరుల సమావేశంలో

## ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



కొత్తగూడెం, జూలై 17 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు దూసుకుపోతోందని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్న ప్రతిపక్షాలను తిప్పికొట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిలేని వారు విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకోమని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతున్న ప్రతిక్షాలకు ప్రజలే బుణపాఠం చెప్తారని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ రైతు బిడ్డలకు అన్యాయం జరిగితే ప్రజా తిరుగుబాటు తప్పదని, తెలంగాణ రైతుల కోసం దేవుడితోనైనా కొట్లాడుతామని, దేశాలు, ఏ రాష్ట్రాల్లో కూడా జరగని అభివృద్ధి పథకాలు తెలంగాణలో ఉన్నాయని, గులాబీ దండు తెలంగాణ రైతన్నకు దన్నుగా ఉంటుందని అన్నారు. త్వరలోనే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో అభివృద్ధి జాతర జరుగుతుందని, తెలంగాణలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం పట్టణానికి రూ.115 కోట్లు, పాల్వంచకు రూ.100 కోట్లు మంజూరు చేశామని, టెండర్లు కూడా పూర్తవడానికి సిద్దంగా ఉన్నాయని, త్వరలోనే పనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు.

# బీసీ రుణాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మడపతిప్పొద్దు

## - ధరఖాస్తు దారులందరికీ లక్షరూపాయల

## సాయం అందించాలి

కొత్తగూడెం, జూలై 17 - ప్రభాతవార్త: బీసీ వర్గాలకు రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మడక తిప్పొద్దని, ఇచ్చిన హామీని సమర్థవంతంగా అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఐ కొత్తగూడెం మున్సిపల్ సీపీఐ పక్ష నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో సోమవారం శేషగిరి భవన్‌లో జరిగిన సీపీఐ కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి వృత్తులు, కుల వృత్తులను ప్రోత్సహించి ఆయా వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, పథకం అమలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం వేలాది మంది బీసీ వర్గాలు ధరఖాస్తులు చేసుకున్నారని, ఈ ధరఖాస్తుదారులందరికీ ఆర్థిక సాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆర్థిక స్థోమ లేకపోవడం వల్లే బీసీ వర్గాలు తమ వృత్తులను వదిలి ఇతర పనులకు వెళ్లాల్సి వస్తుందని గుర్తు చేశారు. పైరవీలకు, అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, రాజకుమారి, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణ చారీ, పట్టణ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు

లక్ష్మీదేవిపల్లి, జూలై 17 - ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లోని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు జనసేన నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తీక్ మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు బర్మావత్ హాతీరాం, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ సాధిక్ పాషా, సుజాతనగర్ మండల అధ్యక్షుడు అల్వాల్ కార్తీక్, పాల్వంచ మండల వైస్ ప్రెసిడెంట్ సంపత్, సుజాతనగర్ జనరల్ సెక్రటరీ కిషోర్, సుజాతనగర్ వైస్ ప్రెసిడెంట్ రాకేష్, సాయి అనీత్‌లు ఉన్నారు.



# నా భద్రత ... నా బాధ్యత.. ఇది అందరి బాధ్యత

## - ఏరియా వర్క్‌షాప్‌లో

## అవగాహన సదస్సు



కొత్తగూడెం, జూలై 17 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో నా భద్రత నా బాధ్యత మానిటర్, ఇంప్లిమెంటర్ యొక్క పాత్ర భద్రతపై అవగాహన సదస్సును ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోటీ టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో బి.శంకర్ అధ్యక్షతన కార్పోరేట్ చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య, ఏరియా జీఎం శాలెంరాజు, రీజినల్‌సేఫ్టీ జీఎం కుమారస్వామి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డీవైజీఎం గోపాలరాజులు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా సేఫ్టీగా సంబంధించి ప్రతీ ఒక్కరూ ఇంటి నుంచి ఉద్యోగానికి వచ్చే సమయంలో సేఫ్టీ హెల్మెట్, సీట్ బెల్టు పెట్టుకొని డ్యూటీకి సేఫ్టీగా వచ్చి ఏదైతే పని కేటాయిస్తారో దానిని మంచి వాతావరణం ఏర్పర్చుకొని చేయాలని అన్నారు. యాటిట్యూడ్, బిహేవియర్, కల్చర్, డిసిప్లీన్ ఉద్యోగుల ప్రవర్తన, అలవాట్లు, మార్చుకొని ప్రస్తుతం, ఇప్పుడున్న కొత్త మిషనరీతో సేఫ్టీగా పనిచేసే విధంగా అలవాటు చేసుకోవాలని, రాబోయే తరాలకు దిక్సూచిగా ఉండాలని, అలాగే కొత్త తరం వాళ్ల సీనియర్ ఉద్యోగుల ద్వారా సేఫ్టీతో పనిచేయడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్‌షాప్ ఇంజనీర్ అనీల్, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, రమేష్‌బాబు, వెంకట్రాం, మెకానికల్ ఫోర్‌మెన్ నాగమోహన్, యాకుబుద్దీన్, ఐమన్స్, మధు, కృష్ణ, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఉమ్మడి జిల్లాల జట్టు సిద్ధం

కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 17 - ప్రభాతవార్త:



ఈ నెల 29, 30 తేదీల్లో హెచ్‌పీఎస్ స్విమ్మింగ్ పూల్ బేగంపేట్ సికింద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పాల్గొనే జట్టును సోమవారం ఎంపిక చేశారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో ఈ ఎంపికలు చేసినట్లు స్విమ్మింగ్ సెక్రటరీ హనుమంతరాజు తెలిపారు. కొత్తగూడెం నుంచి ఛత్రపతి, చాణిక్య, సాయిశ్రీవాత్సవ్, చైతన్య, గౌతమ్, గాయత్రి, ఖమ్మం నుంచి పవన్, మోక్ష చంద్రశేఖర్‌రావు, సాయి కౌషిక్, ఆశిష్ వాత్సవ్, భగవత్, ఎస్‌వీఎస్ సాకేత్, బాలవీర హర్ష, శరత్, కౌశిక్ రామ్, అక్షయ్ శ్రీవాత్సవ్, సత్తుపల్లి నుంచి జయంత్ సాయి సాత్విక్‌లు పాల్గొన్నారు. వీరిని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు నరసింహం, ఎంసీ పాస్‌నెట్, నరహరి, సామ్యూల్, మెంబర్లు సమంత్, రాజులు పాల్గొన్నారు.

# విద్యుత్ దొంగ కేసీఆర్ : ఎడవల్లి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 17 - ప్రభాతవార్త:



ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని, రైతులను మాయ మాటలతో మోసం చేస్తుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్తారని, విద్యుత్ దొంగ కేసీఆర్ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆరోపించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... విద్యుత్ దొంగ కేసీఆర్ అని, రైతులకు ఇచ్చిన హామీ ఏంటని, నీవు చేసేది ఏంటి.. మాయమాటలతో రైతులను, ప్రజలను మోసం చేయడం ఎంత వరకు సబబు అని, ఉచిత కరెంట్ ఇస్తామన్నారు. ఒక్క ఏకరాకైనా ఎంత సేపు ఇచ్చావు మీ రికార్డులు బయటకు తీయండి అంటూ నిలదీశారు. 24 గంటల ఉచిత కరెంట్ అంటున్నావు... వ్యవసాయానికి పెద్ద పీట ఘనత కాంగ్రెస్‌దే.. రైతులకు రుణమాఫీ చేసింది కూడా మేమే.. నిరుపేదలకు భూములు కూడా ఇచ్చాం.. నువ్ చేసిందేముందని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, త్యాగరాజన్, ఆల్బర్ట్, శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట లావుడ్యా నరేష్, ఫైజుద్దీన్‌లు పాల్గొన్నారు.

# జిల్లాకు డైనమిక్ కలెక్టర్‌గా పనిచేశారు

కొత్తగూడెం లీగల్, జూలై 17 - ప్రభాతవార్త:




నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒక డైనమిక్ కలెక్టర్‌గా దురిశెట్టి అనుదీప్ పనిచేశారని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని కలెక్టర్ దంపతులను సన్మానించారు. ఆయన జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు.

# పోటీ పరీక్షల్లో మెరిసిన గిరిజన సరస్వతి పుత్రుడు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 17 - ప్రభాతవార్త:
పోటీ పరీక్షల్లో గిరిజన సరస్వతి పుత్రుడు మెరిసాడు. జేఈఈ మెయిన్స్‌లో 98 పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌కు ఎన్నికయ్యాడు. జిల్లాకేంద్రం సమీపంలోని సుజాతనగర్ మండలం సర్వారం గ్రామ పంచాయతీ గోపాతండాకు చెందిన భూక్యా కౌశిక్ కృష్ణ రాథోడ్ తన ప్రతిభను ప్రదర్శించాడు. గత నెల 4వ తేదీన జరిగిన పరీక్ష ఫలితాలను సోమవారం వెల్లడించారు. దీంతో నేషనల్ ఎంట్రాన్స్ స్క్రీనింగ్ టెస్టులో 98.5 పర్సంటైల్ సాధించి ఆలిండియా జనరల్ విభాగంలో 985వ ర్యాంకును, ఎస్టీ విభాగంలో 3వ ర్యాంకును సాధించాడు. దీంతో ప్రముఖ కళాశాల ఎన్ఐటీ, ఐఐటీ, ఐఐఎస్, ఎన్ఐఎస్ఈఆర్, ఐఐఎస్ఈఆర్, సీ సాబ్‌లో సీట్‌ను సాధించాడు. ఒకేసారి ఇన్ని ప్రతిష్టాత్మకంగా ఉన్న కళాశాలల్లో ఉన్నత



చదువు కోసం సీట్ సాధించడం విశేషం. అడ్వాన్సులో వచ్చిన ర్యాంకులో ఆధారంగా గుహాతిలో ఎంఎన్‌సీ (మేథమెటిక్ అండ్ కంప్యూటింగ్) బ్రాంచ్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఇతని ప్రతిభ చూపిన కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, బందుమిత్రులు అభినందనలు తెలిపారు.

## అమరుల సంస్మరణ వారాన్ని పట్టణాల్లో, గ్రామగ్రామాన జరపండి

### -సీపీఐ(మావోయిస్టు) డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట లేఖ విడుదల

చర్ల, ప్రభాతవార్త :
ప్రజల కోసం మరణించడం హిమాలయ పర్వతాలకన్నా గొప్పదని, దోపిడీదారుల కోసం మరణించడం కోసం కోడి ఈక కన్నా హీనమైనది, జూలై 28 నుండి 3 ఆగస్టు వరకు అమరుల సంస్మరణ వారాన్ని



పట్టణాలలో, గ్రామాగ్రామన జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. అమరవీరుల సంస్మరణ వారం అనగానే నిస్వార్థంగా తమ కుటుంబాన్ని, భార్య పిల్లల్ని, బంధుమిత్రులను వదిలేసి, తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసి, ఒక మనిషిని మరో మనిషి దోచుకోలేనటువంటి అసమానతలు లేని వర్గాలు వ్యక్తిగత ఆస్తి లేనటువంటి ఏలాంటి బేధాలకు తావు లేకనటువంటి సమసమాజ స్థాపన కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీర యోధుల, వీరవనిత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి హృదయం బరువెక్కుతుందని, అదే సమయంలో శత్రువుపై వర్గకసి పెరుగుతుందని తరతరాలుగా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న దోపిడీ పీడనల నుండి విముక్తి గావించడానికి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి సోషలిజం అంతిమంగా కమ్యూనిజం స్థాపించడానికి ఊడలు దిగిన రివిజనిజాన్ని బద్దలు కొట్టి దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పాంథాను నిర్దేశించిన పార్టీ నాయకులు, నిర్మాతలు చారుమజుందార్, కన్హయ్‌చటర్జీలు చూపిన సాయుధ పోరాట మార్గంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్యవర్గాన్ని కూల్చడానికి బలమైన కమ్యూనిస్టు పార్టీ, బలమైన విప్లవ ప్రజా సైన్యం, బలమైన విప్లవ ఐక్యసంఘటనలను పటిష్ట పరచడానికి విప్లవకర వర్గాలైన కార్మిక వర్గం, రైతాంగం, పెటీ బూర్జవా వర్గం, జాతీయ బూర్జువా వర్గాలను ఐక్యం చేస్తున్న క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక "ఆపరేషన్ సమాధాన్ -ప్రహార్" సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడులను ఎదిరిస్తూ, ఒడిస్తూ నింగికేగిసిన ధృవతారల స్మృతిలో ప్రతి సంవత్సరం జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు అమరుల సంస్మరణ సభలను జరిపి వారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతి నాబూనుతున్నామని, ఈ వారాన్ని కూడా విప్లవ ధృఢ సంకల్పంతో జరపాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## ప్రసూతి ఆసుపత్రిలో దంత వైద్యున్ని నియమించిన అధికారుల వైఖరి నశించాలి




### -సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ

చర్ల ప్రభాతవార్త:
చర్ల మండల కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలో ప్రభుత్వం నియమించిన దంత వైద్యులను తొలగించి వారి స్థానంలో ఎంబిబిఎస్ గైనకాలజిస్ట్ వైద్యులని తక్షణమే నియమించాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. చర్ల మండల కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలో ప్రభుత్వం దంత వైద్యులను నియమించడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పసిపిల్లలకు సాధ్యమైతే సీజనల్ వ్యాధులకు వైద్యం అందించాల్సిన అవసరం ఉంది. ఈ వైద్యం అందించాలంటే ఎంబిబిఎస్ డాక్టర్ గాని గైనకాలజిస్ట్ డాక్టర్‌ను గానీ, ఈ సీమన్ సెంటర్‌లో నియమించాల్సి ఉంది కానీ, ప్రభుత్వం వైద్య శాఖ ఉన్నతాధికారులు ఇక్కడ ప్రజలను మోసం చేస్తూ దంత వైద్యులను నియమించారని అన్నారు. ఒళ్ళుకు రోగం వస్తే పళ్ళ డాక్టర్ ఎలా వైద్యం చేస్తాడని ప్రశ్నించారు. ఇదేనా మా ఏజెన్సీ ప్రాంతంలోని పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి అధికారులకు ఉన్న చిత్తశుద్ధి అని మండిపడ్డారు. ఈ సీమాంగ్ సెంటర్‌లో ఎంబిబిఎస్ డాక్టర్ని, గైనకాలజిస్ట్ డాక్టర్ని సరిపడా సిబ్బందిని నియమించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరుబాట పట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సిమిడి సుజాత, రేగా ఆంధ్రయ్య, కణితి భాను ప్రకాష్, చల్లా బాలు, ఉబ్బిడి నాగేశ్వరా సురేంద్ర, రాకేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో నారాయణపేట్ జిల్లా ఎస్పీ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని నారాయణపేట్ జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు సోమవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అర్చకులు, స్థానిక సీ.ఐ నాగరాజురెడ్డి, బూర్గంపహాడ్ ఎస్సై పి.సంతోష్‌లు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎస్పీ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని అనుబంధ ఆలయమైన



శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువాలతో సత్కరించి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు.

## ఈ నెల 22న ఆయుర్వేద వైద్య శిబిరం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :
ఈ నెల 22న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఈఆర్ క్లబ్ నందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో



మాట్లాడారు. హైద్రాబాద్‌కు చెందిన మాతా రీసర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యశాలకు చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య పరీక్షలు నిర్వహించి అనేక రకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేద మందులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశం సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సింగరేణి జీఎంను కలిసిన ప్రజాప్రతినిధులు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను సోమవారం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కూనవరం పంచాయతీకి చెందిన ప్రజాప్రతినిధులు కలిశారు. ఇటీవల కూనవరం రైల్వేగేట్ కోడిపుంజుల వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించిన సందర్భంగా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. మణుగూరు ఏరియాలో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త వేయుటకు రెండు రకాల డస్ట్ బిన్లు పంపిణీ చేయడంతోపాటు కాలనీలో అక్కడక్కడ బల్లలు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీలు గుడిపూడి కోటేశ్వరరావు, తాటి సరిత, వార్డు సభ్యులు ఏనిక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు కేవీపీఎస్ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :



తమ వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో ని ర్వహిస్తున్న ని రవధిక సమ్మెకు కేవీపీఎస్ సోమవారం మద్దతు తెలిపింది. మణుగూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని కేవీపీఎస్ మండల నాయకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిశాల రాములు, శ్రీను, నర్సయ్య, ఎల్లయ్య, రాములు, రంగ, వెంకటేశ్వర్లు, సదానందం, వెంకటయ్య, ముణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :
మణుగూరు మండలం కేంద్రంలోని శ్రీవిద్య హైస్కూల్ నందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు శ్రీవిద్య విద్యా సంస్థ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నూకారాపు రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 తేదీ వరకు అడ్మిషన్లకు గడువు ఉన్నట్లు, పూర్తి వివరాలకు ఫోన్ నెం.8106224644కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడు

-కేసీఆర్ సుపరిపాలనలో రైతులకు నష్టం జరగదు

-ఎంపీ రవిచంద్ర

-ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం ఇచ్చిన రైతులు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, రైతుబాంధువుల అని, వారి సుపరిపాలనలో రైతులకు ఎటువంటి కష్టం రాదని, ఎలాంటి నష్టం జరుగదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. పాపడ్ పల్లి, జాన్ పహాడ్, మిర్యాలగూడ ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందిగా కోరుతూ ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాలకు చెందిన రైతులు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ రైతుల పక్షపాతి అని, వారి జనరంజక పాలనలో ఎవరికి కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి



నష్టం జరుగదని విస్పష్టంగా చెప్పారు. ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వల్ల బడుగు, బలహీన వర్గాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులకే ఎక్కువగా నష్టం వాటిల్లనున్నందున, దీన్ని మార్చాల్సిన ఆవశ్యకత గురించి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథి రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రైతు ప్రతినిధులు సాధిఖ్ అలీ, వల్లూరి పట్టాభి, గుర్రం అచ్చయ్య, పుచ్చకాయల సుధాకర్, ఎడ్లపల్లి వెంకట్రామయ్య, కట్టెకోల నాగేశ్వరరావులతోపాటు 80 మంది రైతులు ఎంపీ వద్దిరాజును కలిశారు.






## ఎస్‌బీఐటీ అధ్యాపకుడికి డాక్టరేట్

**ఖమ్మం విద్యా విభాగం, జూలై 05, ప్రభాతవార్త ః**
స్థానిక ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్, అధ్యాపకులు జూలూరు రవీంద్రబాబుకు రాయలసీమ యూనివర్సిటీ, కర్నూల్, ఆంధ్రప్రదేశ్, ఎంబీఏ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆయన ఇంపాక్ట్ సెలన్స ప్రమోషన్స్ ఆన్ కస్టమర్ సెలక్షన్ ఆఫ్ ఎఫ్‌ఎంపీజీ గూడ్స్ ఖమ్మం జిల్లా అనే అంశంపై చేసిన పరిశోధకనకు డాక్టరేట్ లభించింది. డాక్టరేట్ పొందిన రవీంద్రబాబును కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరసాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి సుభాష్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల రిలే దీక్షలకు సంఘీభావం తెలిపిన సిపిఐ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో సోమవారం జరుగుతున్న పంచాయతీ కార్మికుల 12వ రోజు రిలే దీక్షలకు మండల సిపిఐ పార్టీ సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయక కార్యదర్శి పాండవుల బిక్షం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పంచాయతీ కార్మికుల సమస్యల సాధనకు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు దాసరి మలుసురు, భూక్యా శ్రీను, పంచాయతీ కార్మికులు, కొమరగిరి శంకర్, తాటి వీరయ్య, పండగయ్య, గుండయ్య, వేల్పుల రామయ్య తదితర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి



-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
చట్ట సభలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతోపాటుగా వివిధ డిమాండ్స్ మీద ఈనెల 21న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఖమ్మం కేంద్రంగా ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉదేశించి మోడేపల్లి కృష్ణచారి, నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని అందుకోసమే పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, కేంద్ర స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీ కులగణన చేయాలని అన్నారు.

## సంకల్ప రథయాత్రకు టీఎస్‌టీటీఎఫ్ మండల శాఖ మద్దతు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
సీపీఎస్ విధానం వలన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతగానో నష్టపోతున్నారని, సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించే ఉద్యోగి, తన పదవి విరమణ అనంతరం భద్రత లేని పెన్షనర్‌గా మిగిలిపోవడం ఎంతో విషాదకారమని, అందుకే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని టీఎస్‌టీటీఎఫ్ బూర్గంపహాడ్ మండల శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈనెల 16 నుంచి టీఎస్‌సీపీఎస్‌ఈ తలపెట్టిన సంకల్ప రాధయాత్రకు టీఎస్‌టీటీఎఫ్ బూర్గంపహాడ్ మండల శాఖ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని, ఈనెల 19న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు అజ్మీరా బాలాజీ, మండల ప్రధాన కార్యదర్శి నునావత్ మంగీలాల్, మండల శాఖ కోరారు.

## కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

-బిఎస్పీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్

**చర్ల ప్రభాతవార్త:**
గత పన్నెండు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలంటూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరవధిక దీక్షకు బీఎస్పీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ తమ పార్టీ సభ్యులతో కలిసి చర్లలో సోమవారం మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టీపర్పస్ విధానంతో కార్మికులను తక్కువ జీతానికే పరిమితం చేసి బానిసలుగా ప్రభుత్వం వినియోగించుకుంటోందని, కాంట్రాక్ట్ పద్ధతిన, ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకాలు జరిపి కార్మిక చట్టాలని ఉల్లంఘిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల ఉద్యమం ఉధృతమయ్యేందుకు సహకరిస్తామని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రానున్న బహుజన రాజ్యలో కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు, తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



## సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
సీపీఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్‌ను పునఃరుద్ధరించాలని కోరుతూ సంకల్ప రథ యాత్ర పోస్టర్‌ను భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. 2004 తరువాత నియమింపబడిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికి నష్టం చేకూర్చే నూతన పెన్షన్ విధానం పున్నదని, పాత పెన్షన్ విదానం పునఃరుద్దరించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. సీపీఎస్ రద్దు భాగస్వామి సంఘం ఏటీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు




బోదెబోయిన జయబాబు, పర్శిక తిరుపతిరావు, తెల్లం శ్రీనివాస్, శ్యామల ఆంజనేయులు, కారం వెంకటేష్, జయరాం, జీవన జ్యోతి, పూర్ణచంద్రరావు, రవీందర్, పాల్గొన్నారు.




# మాదిగల చిరకాల వాంచ కోసం..ఉద్యమిస్తాం..

**-ఛలో ఢిల్లీ విజయవంతం చేయండి**

**-మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దెల తిరుమలరావు**



మణుగూరు రూరల్,జూలై 17 (ప్రభాతవార్త):

మాదిగల చిరకాల వాంచ కోసం ఉద్యమిస్తామని,ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దెల తిరుమలరావు పిలుపు నిచ్చారు. సోమవారం మణుగూరు మండల కేంద్రంలో ఆ సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి బుద్ది చెప్పేలా పోరాటం చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బిజెపి మాదిగలను మాటల గారడీతో నమ్మించి ఓట్లు దండుకొని మోసం చేస్తారని మండిపడ్డారు. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి,చట్టబద్దత కల్పించే వరకు ఉద్యమిస్తామన్నారు. ఎబిసిడి వర్గీకరణ,12శాతం రిజర్వేషన్ అమలు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27,28,29 తేదీల్లో మాదిగ హక్కుల వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బాబురావు ,రవి, సతీష్, కోటేశ్వరరావు,సిద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుమ్మలచెరువు వద్ద అన్నసంతార్పణ

అశ్వాపురం,జులై17,(ప్రభాతవార్త.



మండలంలోని అతిపెద్ద సాగునీటి వనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు కట్టపైవున్న శ్రీ అభయాంజనేయస్వామికి నేడు అభిషేకం మరియు అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తెలిపారు. మొండికుంట ట్రాక్టరు ఓనర్లు, రైతులు,వ్యవసాయకూలీలు,గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**గత సంవత్సరం ఇదేరోజున :** గత సంవత్సరం ఇదేరోజున మండలంలోవున్న కుంటలు చెరువులు నిండటంతోపాటు,తుమ్మలచెరువు పూర్తిస్థాయిలో నిండి మత్తడి పారగా, గోదావరి వరదలకు ముంపు ప్రాంతాల ప్రజలు పునరావాసకేంద్రాలలో తలదాచుకున్నారు.ప్రస్తుతం తుమ్మలచెరువు నీటిమట్టం 8అడుగుల5అంగుళాలు మాత్రమే.చెరువు సామర్ధ్యం 25అడుగులు.

## చెరువుకు మరమత్తులు చేపట్టండి

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామ పంచయితీ కొలూరు గ్రామ శివారులోని రేలగుంట చెరువు అలుగు కోతకు గురై 5ఏళ్ల గడుస్తున్నయని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాధులే కరువయ్యారని టీడీపీ నాయకులు చందా మధు ఆరోపించారు.చెరువు అలుగు కోతకుగురి కాడంతో చేరువులో నీరు ఆగద లేదని దీనివల్ల ఆయకట్టు రైతులకు ఇబ్బంది అవుతుందని ప్రస్తుతం వానాకాలం కావడంతో రైతులు పొలం పనుల్లో బిజీగా ఉన్నారు.పంటసాగు చేయాలంటే నీరు అవసరం కాబట్టి అధికారులు,ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని వెంటనే చెరువుకు మరమత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మేరు కులసంఘం నూతన కమిటీ ఎన్నిక

అశ్వాపురం,జులై17,(ప్రభాతవార్త.

మండల మేరు కులసంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అడ్‌హక్ కమిటి కన్వీనర్ తాళ్ళ రవికుమార్, కమిటిసభ్యులు హాజరై నూతనకమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సింగు శంకరయ్య,ఉపాధ్యక్షులుగా బోలుకొండ అంతయ్య,ప్రధాన కార్యదర్శిగా బుర్రా సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సింగు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,మేరు కులసంఘంలో నిరుపేదలుగా వున్నవారికి ప్రభుత్వం తరపున అందే సంక్షేమపథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో సిద్దనూరు సత్యనారాయణ,సింగు రామకృష్ణ,ఒడేలు సహదేవ్,శీలం నర్సయ్య,సింగు గణేష్,గట్ల ప్రసాద్,సంగా రాజు,బోలుకొండ మురళి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## పినపాక అభివృద్ధి ప్రదాత రేగా

అశ్వాపురం,జులై17,(ప్రభాతవార్త.



పిన పాక నియోజకవర్గాన్ని అన్ని రంగా లలో ముందంజలో వుంచిన ఘనత ప్రభుత విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని,మన మండలంలో గొందిగూడెం ఇసుకవాగుపై 7కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం,అశ్వాపురంలో సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ పనులు,మొండికుంటలో డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని,త్వరలో అశ్వాపురం నుండి గొందిగూడెం మీదుగా మొండికుంటవరకు బీటీ రోడ్డు నిర్మాణపనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.సమావేశంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గజ్జెల లక్ష్మారెడ్డి,నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి,లంకెల రమేష్,కొర్సా దుర్గారావు,గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :




మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఆడెపు పోశమ్మ అనే వృద్ధురాలికి రూ.1500 విలువ గల నిత్యవసర సరుకులు అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రటరీ మీరాహుస్సేన్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, వల్లభనేని నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ పొందేలా గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో నిత్యం పరామర్శలు

**-బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం**

**పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం**

మణుగూరు రూరల్,జూలై 17 (ప్రభాతవార్త):



ఎన్నికలు సమయం సమీపిస్తున్న వేల పినపాక నియోజకవర్గంలో పోటీ చేయనున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా పరామర్శలు,ఆర్థికసాయం పలు కార్యక్రమాలు చేస్తు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. పినపాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తరపున నియోజకవర్గంలో తమ నాయకులతో, కార్యకర్తలతో కలిసి శుభకార్యాలయాల్లో పాల్గొంటూ, బాధిత కుటుంబాలను కలుస్తూ ,అండగా ఉంటామని తెలుపుతూ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రతిపక్షంలో ఉంటూ ప్రజలకు తెలుపుతూ.. ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలు చేస్తున్నారు. సోమవారం మణుగూరు మండలం పగిడేరు(శాంతినగర్ గ్రామంలో అసోద సత్తెమ్మ దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళుల ర్పించారు . కుటుంబసభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దుండ్ర బిక్షం మరణించి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

**బొగ్గు మూటా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం:**

మణుగూరు బొగ్గుమూటా కార్మికులతో సోమవారం మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్ముంజిల్లా డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వేళ్లలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నేత పరినాకి నవీన్,కరివేద వెంకటేశ్వర్లు, పుచ్చకాయల శంకర్, కె,కరనయ్య, తరుణ్,వెంకట్రావ్ గౌడ్ పాల్గొన్నారు.




# ప్రజాస్వామిక శక్తులతో కలిసి పోటీ చేసేందుకు నిర్ణయం

### ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి సివిల్ కోడ్ తీసుకురావాలని ఆలోచించడం అనాలోచిత నిర్ణయమని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం ఇల్లెందులోని ప్రజాపంథా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలను భాగ స్వామ్యం చేకుండా ఆర్థిక వ్యత్యాసం తీవ్రంగా ఉన్న దశలో అనేక తెగలు, మతాలు ఉన్న స్థితిలో మెజార్టీ, మైనార్టీలంటూ విభజన తీసుకురావడానికి పూనుకోవడం తప్పిదమన్నారు. లౌకిక శక్తుల అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం అన్నారు. అయోధ్య, కాశ్మీర్ సమస్య అయ్యాక ఇక ఉమ్మడి సివిల్ కోడ్ తీసుకొస్తున్నారని, తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఉన్న వారికైనా, లేని వారికైనా సమాన విద్య అందించాకే సివిల్ కోడ్ గురించి ఆలోచించాలని సూచించారు. మణిపూర్‌లో కూడా అల్లర్లకు బీజేపీ ప్రభుత్వం కారణమని విమర్శించారు. ప్రధాని మణిపూర్ వెళ్లకుండా ఒక్కమాట కూడా మాట్లాడలేదని తెలిపారు. భూర్జువా పార్టీలతో సంబంధం లేని, లౌకిక శక్తులతో కలిసి పనిచేయాడానికి సిద్ధమని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం పాసిస్ట్ విధానాలు అమలు చేస్తూ ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలన్న దశలో తాము లౌకిక శక్తులతో కలిసి పనిచేయాడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ అప్రజాస్వామిక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, నాయకులు కెచ్చల రంగారెడ్డి, రాయల చంద్రశేఖర్, చంద్ర అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఊపిరి సీఎం కేసీఆరే



**- కాంగ్రెస్, బీజేపీలది మోసపూరిత చరిత్ర**

**- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

*గుండాల, ప్రభాతవార్త :*

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వలనే రైతులంతా సుభిక్షితంగా ఉన్నారని, అది చూసి కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక ఇస్టానుసారంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గుండాల మండలంలో సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేవలం మూడు గంటల కరెంట్ సరిపోతుందని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అన్నదాతలతో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్తు అవసరం లేదని మూడు గంటలు ఇస్తే సరిపోతుందని అనడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక వ్యవసాయాన్ని వదిలిపెట్టి రైతులు ఇతర పనుల కోసం వలస వెళ్లే వారని, ప్రస్తుతం పూర్తి స్థాయిలో విద్యుత్తు సరఫరా ఉండబట్టే పెట్టుబడి సాయం అందిస్తుండటంతో రైతులు తిరిగి స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని రేగా తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతన్నలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని, అది జీర్ణించుకోలేక పీసీసీ అధ్యక్షుడు రైతులకు మూడు గంటలు విద్యుత్తు చాలంటూ దిగజారి మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇవ్వడంలో విఫలమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్తుతో పాటు రైతుబంధు, రైతుబీమా పథకాలు అందించి ఆదుకుంటున్నారని గుర్తు చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తుతో పాటు అనేక పథకాలు ఇచ్చి భద్రత కల్పిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రేగాకు పంచాయతీ కార్యదర్శులు వినతి

*గుండాల, ప్రభాతవార్త :*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు గుండాలలో సోమవారం గుండాల మండలంలోని కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్, నాలుగు సంవత్సరాలు పూర్తయిన వారికి మొదటగా రెగ్యూలరైజేషన్ చేస్తామన్న నిబంధనలు సవరించాలని, 2018లో జేపీఎస్ నోటిఫికేషన్‌లో ఇచ్చినమూడు సంవత్సరాలకే రెగ్యూలరైజ్ చేస్తామన్న హామీ ప్రకారమే మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అందరు కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని, సర్వీస్ కాలాన్ని యాడ్ చేయాలని, ఓపీఎస్ అందరినీ, జేపీఎస్‌గా కన్వర్ట్ చేసి వారిని కూడా రెగ్యూలరైజ్ చేయాలని జిల్లా కార్యదర్శులు అందరి తరుపున వినతి పత్రం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విప్ రేగాను కార్యదర్శులు కోరారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు సత్కారం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న అనుదీప్ దురిశెట్టిని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువతాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాలను పరిపుష్టి చేయసేందుకు, జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, చర్లలో నూతనంగా గ్రంథాలయాల భవనాలను నిర్మించుటకు నిధులు మంజూరి చేసి సహకరించారని అనుదీప్ దురిశెట్టికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంటన పెండ్యాల హరికృష్ణ ఉన్నారు.

## చీమల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో పలువురి చేరిక

*- కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి*



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. పార్టీలో చేరిన వారికి హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇల్లెందు మండలంకు చెందిన పలు పార్టీల నాయకుల పార్టీలో చేరారని చీమల వెంకటేశ్వర్లు తెలిపారు. చేరిన వారిలో దనియాకుల బాబు, కోయిడ కేశవులు, సూర్నపాక వెంకటేశ్వర్లు, పూనెం రాజు, వజ్జ వీరస్వామి, కల్తి పాపారావు, వజ్జ సందీప్, వర్స మల్లయ్య, గులగట్టు వెంకన్న, గోనెబోయిన సతీష్, వీరబోయిన కుమార్, గుగ్గిల లక్ష్మయ్య, సబ్బు రాజారావులు ఉన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షుడు ఎంఏ జలీల్, మండల నాయకులు పూనెం శ్రీరాములు, ఎల్లంపల్లి బుచ్చయ్య, ముక్తి రాజులు ఉన్నారు.

## గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

ఐటీడీఏ పరిధిలోని గురుకులాల్లో పదో తరగతి సప్లిమెంటరీ పాస్ అయిన విద్యార్థుళకు సీట్లు కేటాయించాలని పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి ఇర్పా రాజేష్ కోరారు. ఇల్లెందులో జిల్లా అధ్యక్షుడు భూక్య శ్యామ్ అధ్యక్షతన సోమవారం ముఖ్యుల సమావేశం జరిగింది. ఆయన మాటాల్డఉతూ ఐటీడీఏ పీవో, ఆర్‌సీఓలు చొరవ తీసుకొని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు బడిబాట తప్పి, పనిబాట పడుతున్నారని, విద్యార్థులకు ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు, యూనీఫారమ్స్ పూర్తి స్థాయిలో అందలేదన్నారు. సమావేశంలో నాయకులు సాయి, సోమేష్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ల కోసం ఉద్యోగులకు కౌన్సెలింగ్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఎస్వోటూజీఎం కార్యాలయంలో ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపుకై కౌన్సిలింగ్‌ను సోమవారం నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో కొత్త ఎలాట్‌మెంట్, బెటర్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న 32 మంది ఉద్యోగులలో అర్హులైన 11 మందికి క్వార్టర్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ హాజరైన అందరికీ క్వార్టర్ ఎలాట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేయబడతాయని, క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటీ పూర్తి పారదర్శకంగా, ఎవరి సిఫార్సులు లేకుండా నిబంధనలకు అనుగుణంగా కేటాయింపు జరిగిందన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీవైపీఎం శ్రీహరి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న జీఎంకు సన్మానం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి భవన్ హైదరాబాద్ కార్యాలయంలో జీఎం (మార్కెటింగ్ అండ్ మూవ్మెంట్)గా పనిచేస్తూ ఈనెలలో ఉద్యోగ విరమణ చేయనున్న జీఎం కె.సూర్యనారాయణను సోమవారం జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్, అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారి చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్యా, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, ప్రాజెక్టు అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం కే.విజయభాస్కర్, డీజీఎం వర్క్‌షాప్ విజయశేఖర్‌బాబు, డాక్టర్ మల్లారెడ్డి, అధికారులు మహేష్, యూసఫ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లెందులో గ్రామ పంచాయతీ కార్మికుల బిక్షాటన



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్లను, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా 12 రోజుల నుంచి జరుగుతున్న సమ్మెలో భాగంగా సోమవారం ఇల్లెందు మండల గ్రామపంచాయతీ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో బిక్షాటన చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, మండల జేఏసీ చైర్మన్ తొగర సామేలు, నాయకులు రామిశెట్టి నరసింహారావు, రామళ్ల మోహన్‌రావు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వర్షపునీరు నిల్వలేకుండా చర్యలుతీసుకోవాలని పంచాయతీకి ఆదేశం

## గాయిత్రీనగర్ సమస్యలపై ఎంఎల్‌ఏ స్పందన

*దమ్మపేటరూరల్,జులై 17 ప్రభాతవార్త*

స్థానిక మండల కేంద్రంలోని గాయిత్రీనగర్‌లో నివాసాలు ఏర్పాటుచేసుకున్న స్థానికులు కొందరు అధిక వర్షప్రభావంతో ఇబ్బందులు పడుతున్నట్లు అశ్వారావుపేట శాసపసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి రావడంతో స్పందించారు. వెంటనే ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా స్థానిక పంచాయితీ సర్పంచ్,ఉపసర్పంచ్ లను ఫోన్ కాల్స్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయిత్రీ నగర్‌లో ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం మూలంగా అధిక వర్షాలకు మురుగునీరు రోడ్లపైకి వస్తుందని తెలిపారు. దీని వలన ఖాళీగా ఉన్న ఇండ్ల స్థలాలలో నీరుచేరి అవి నిలవ ఉంటున్నా యన్నారు. నీటివాలు పల్లం ఎరుగును కదా. మురుగునీరు రాకుండా సంబదిత నివాసీయులు తగు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. అదీ కూడా ప్రభుత్వం పైనే విమర్శలు చేయడం



ఎంతవరకు న్యాయంగా ఉంటుందో ఒక సారి ఆలోచించుకోవాలన్నారు. దీనికి పంచాయితీ వారు స్పందిస్తూ త్వరలోనే మురుగునీరు కాలవల ద్వారా బయటకు వెళ్ళడానికి తగు కాలవలను తీయించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. స్థానికులు కొందరు స్థలాలను కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు నిరాధారమైనవని, గతంలో బస్టాండ్ కొరకు ఓ కుటుంబానికి చెందిన వారు తమ స్వంతపట్టాభూమిని ప్రజా ప్రయోజనాలకోసం దానంగా ఇచ్చియున్న సంగతి గ్రామస్థుల ద్వారా చరిత్రలుగా చెప్పు కుంటున్నారని అన్నారు. ప్రస్తుతం అట్టి భూమి విలువ కోట్ల రూపాయలలో ఉందని, చిన్న చిన్న వాటి కోసం ఆశపడే వ్యక్తులెవరూ తనచుట్టూ లేరని అన్నారు. ఎవరైతే ప్రజల, ప్రభుత్వాల మేలుకోరి ప్రజలకోసం పనిచేస్తున్నామనుకుంటున్నారో, ప్రక్కనే ఉన్న చేతివృత్తులకు కేటాయించిన ప్రభుత్వ భవన నిర్మాణాలు కనిపించలేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో శాసనసభ్యులుగా ఉన్న వారు ప్రభుత్వ భవన నిర్మాణాలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారో వివరించాలని బిఆర్ఎస్ నాయకులు కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి స్థలం వివాదం గతకొన్ని రోజుల క్రితం కూడా బహిర్గతం ఐనప్పుడు స్థానిక ప్రభుత్వ ఆర్అండ్‌బి అధికారులు వచ్చి తమ భవన సముదాయానికి సంబందించినంతవరకు నోటీస్ బోర్డు కూడా ఏర్పాటుచేశారని గమనించా లన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేశారనే విమర్శలు పునరావృతం ఐతే, ఆయా పరిసర ప్రాంతాలలో ఎవరి భూములకు పట్టాలు న్నాయి...? వారికి ఆ భూములు ఎలా సంక్రమిం చాయి...? ఎవరైనా గిఫ్ట్‌గా ఇచ్చారా...? లేక అధికారులు ఎవరైనా పట్టాలు ఇచ్చారా..? తదితర అంశాలను కూడా పరిశీలనలోకి తీసుకోవాల్సిన పరిస్థితిలు ఉంటాయని భాదితులు పేర్కొన్నారు.




## "కమలం వలే వికసించు" పుస్తక ఆవిష్కరణ

*అశ్వారావుపేట టౌన్, జూలై 17 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన "కమలం వలే వికసించు" అను ఆధ్యాత్మిక పుస్తకాన్ని రూపొందించారు. రచయిత భార్య సిద్ధాంతపు నాగమణి ప్రధమ వర్ధంతి సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారు. పూజితాశ్రీ, సాత్విక్‌ల ప్రచురణల ద్వారా వెలువడిన ఈ వ్యాసావళిలో 34 ఆధ్యాత్మిక వ్యాసాలు ఉన్నాయి. వ్యక్తి చైతన్యాన్ని, సమాజాభ్యుదయాన్ని తెలియజేసే సూక్తులు, హితోక్తులు ఉన్నాయి. సంస్కృతిని ప్రతిబింబించేలా వ్యాసాలన్నింటిని రచయిత మలిచారు. వ్యక్తి ఆధ్యాత్మిక ప్రగతికి మూలం ఉన్నతాదర్శ సమాహారం అని ఈ పుస్తకం తెలియజేస్తుంది. ఆదర్శవంతమైన ప్రయోజనాత్మకమైన ఉత్తమ సాహిత్య సృజన చేస్తున్న ప్రభాకరాచార్యులు కలం నుండి మరో పుస్తకం వెలువడటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా నావంతు కృషి చేస్తా

*పెద్దవూర, జూలై 17 ప్రభాతవార్త:*

మండలంలోని జయరాంతండా, కోమటికుంటతండా, బానోనిబావితండా, ఎర్రకుంటతండా, ఉట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, పులిచర్ల, సంగారం, పిన్నవూర, పోతునూరు, ఎనేమీదిగూడెం గ్రామాల్లోని 50మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. బుసిరెడ్డి గ్రామాల్లోని వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఆస రాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మున్ముందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వ హిసు_్తన్నట్లు తెలిపారు. ఈ కార య్రక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్య క్షుడు పులిమాల కృష్ణారావు, నిడమనూరు మండల మాజీ ఎంపిపి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకితి వెంకటరమణ, పెద్దవూర మండల సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, చీనా నాయక్, శంకర్‌నాయక్, నరేష్, తుమ్మ శ్రీను, దుర్గమ్మ, మేగ అనితాశ్యాంరెడ్డి, నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కొరివేనిగూడెం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పోతునూరు ఎంపిటిసి లక్ష్మమ్మవెంకటయ్య, ఉట్లపల్లి రమావత్ శాంతిశంకర్‌నాయక్, పెద్దవూర ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, శ్రీను,



రాజ, చిరంజీవి, జనార్ధన్‌రావు, లక్ష్మమ్మ, పెద్దవూర మండల పులిచర్ల గ్రామ వార్డు మెంబర్స్, పెద్దవూర బిఆర్ఎస్ నాయకులు రవినాయక్, బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రవి, ెమహేష్ యాదవ్, తిరుమలనాథ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి, జయంత్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, పాల్తీతండా బాణావత్ శ్రీను, పొట్టేవానితండా వినోద్‌కుమార్‌నాయక్, కోటేష్, రమేష్‌చారి, బ్రహ్మం, రామకృష్ణరెడ్డి, నితిన్, తేరా అఖిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, అబ్దుల్‌కరీం, వెంకటేశ్వర్లుయాదవ్, గంగయ్య, ముస_్తఫా, భవాని, రెస్టారెంట్ సైదాచారి, మండల ఎగ్జిక్యూటీవ్స్ రాయనబోయిన చిరంజీవి, జగదీష్ పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె



*అశ్వారావుపేట రూరల్, జూలై 17 ప్రభాతవార్త:*

పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈక్రమంలో స్థానిక సమ్మె శిబిరం నుండి సంత ప్రాంగణం వరకూ కార్మికులు నిరసన ర్యాలీ చేశారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ పాలకులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిపి కార్మికులకు చర్చలకు పిలవాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మట్లకుంట కామేశ్వరావు, నర్సింహ, నాగేంద్రరావు, కట్ట శ్రీను, రంజిత్ సింగ్, ధనమ్మ, బద్దే లక్ష్మి, వరలక్ష్మి, రమాదేవి, స్వప్న, రాధాకృష్ణ, నాగమణి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 17:*

అనుముల వాగు నుంచి బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నిరసనగా కాంగ్రెస్ అధ్వర్యంలో కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్ష తన సోమవారం హాలియా మున్సి పాలిటీలోని ప్రధాన సెంటర్‌లో భారీగా ధర్నా నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నాయకులు మాట్లాడుతూ తమ పంట పొలాల్లో ఇసుక తరలించవద్దని, పంట పొలాలకు నీరు అందక వాగు ఎండిపోతుందని పలుమార్లు అధికారులకు తెలియజేసినా కూడా బీఆర్ఎస్ నాయకులకు సపోర్ట్ చేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా చేస్తున్న



వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చాగంటిరెడ్డి, శాగం పెద్దిరెడిన,కుందూరు రాజేందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, జటావత్ పాండు నాయక్, మజార్, రంగమ్మ, మట్టారెడ్డి, కాంసాని చంద్ర శేఖర్, పగడాల నాగరాజు, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రిక్కల సుధాకర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, నర్సి రెడ్డి, మునినాయక్, భానుచందర్, నకిరేకంటి సైదులు, అమరేందర్‌రెడ్డి, సాజిద్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, సింగారపు నాగేష్, రంజిత్, రవి, అజ్జు, వంసత్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన



*దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కార్మికులు భిక్షాటన చేసి తమ నిరసనను తెలియజేశారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తూ ప్రతీ దుకాణం వద్ద భిక్షాటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని అన్నారు. రాష్ట్రంలో మాత్రం అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసుకుంటూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో వైద్య శిబిరం

*అశ్వారావుపేట రూరల్, జూలై 17 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనం అనాధాశ్రమంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆశ్రమంలోని 27 మందికి బిసి, షుగర్‌తో పాటు ఇతర సాదారణ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు గోపాల్, అరుణ, ఆశా కార్యకర్త బేబి పాల్గొన్నారు.



# ఇంకెపుడు.. తూములు రిపేరు చేస్తారు..?

## -అరణ్యరోదనగా మారిన రైతుల ఆవేదన





*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 17*

గత కొన్ని నెలలుగా అలుగు తూము రిపేరు చేయాలని రైతులు అధికారులకు ఇరిగేషన్ శాఖకు విజ్ఞప్తులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో రైతుల ఆవేదన అరణ్యరోదనగా మారింది. గత రెండేళ్లగా రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యానికి ఒక మచ్చు తునకగా భూపతిరాయుని చెరువు అలుగు తూము మిగిలిపోతుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం గాంధీనగర్ పంచాయతీ పరిదిలోని భూపతిరాయుని చెరువు అలుగు తూము గత రెండు సంవత్సరాల నుండి ఐరన్ షట్టర్ తుప్పు పట్టి పాడైపోవడంతో నీరు వృధాగా వాగులోకి వెళ్తుంది. గత సంవత్సరం నుండి అధికారులు రైతులు పలు మార్లు విన్నవించుకున్నప్పటికీ మరమ్మత్తుల విషయం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. దీంతో ఆయకట్టు రైతుల చివరి భూములకు ప్రతి సంవత్సరం నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వ్యవసాయసీజన్ ప్రారంభమై చెరువులోకి నీరు వస్తున్నా ఈ సంవత్సరం కూడా నీరు వృదాగా పోయే పరిస్_తి నెలకొంది. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ మరమ్మత్తులు చేపట్టాలని ఆయకట్టు రైతులు ఈసాల నాగేశ్వరరావు, కోడెం సత్యం, శనక వెంకన్న, కోలా శేఖర్, గోవర్ధనగిరి దశరధ తదితరులు కోరుతున్నారు.

# టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా మండెపూడి



## -సీనియర్ నేతకు అరుదైన అవకాశం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 17*

సింగరేణి మండలానికి చెందిన టిడిపి సీనియర్ నేత మండెపూడి శ్రీనివాసరావును ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం చేస్తూ జిలా్ల పార్టీ నుండి ఆదేశాలు జారీ అయా్యయి. గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీలో కొనసాగుతూ గ్రామస్తాయి కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ విస్తృతంగా పార్టీ ఉన్నతికి కృషి చేస్తున్న మండెపూడికి జిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా నియామకం కావడం పట్ల మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా మండెపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, కూరపాటి వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, జిల్లా అధ్యక్షులు రామనాదంకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో టిడిపి బలం చెక్కు చెదరలేదని తెలుపుతూ తెలంగాణ రా ష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా టిడిపి పూర్వవైభవం సాదిస్తుందన్నారు. గతంలో టిడిపి పాలనను నేటి పాలనను బేరీజు వేస్తే ప్రజలలో స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందన్నారు. బలమైన కాడర్ కలిగిన టిడిపి తెలంగాణ రాష్ట్రంలో తన సత్తాను చాటుకుంటుందని ధీమాను వ్యక్తం చేసారు పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలు మనోబలంతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



*వైరా,జులై17,ప్రభాతవార్త:*

ఫోటోగ్రాఫర్లు మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యత పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుస్సేన్ కోరారు. వైరా వాసవి కన్యకా పరమేశ్వరి మండపం నందు వైరా మండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫి వృత్తి నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్లు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కోరారు. ఫోటోగ్రాఫర్లు సంఘం సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. అసోసియేషన్స్‌లో గుర్తింపు కలిగిన ఫోటోగ్రాఫర్లకు యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. యూనియన్‌లో సభ్యత్వం కలిగిన ప్రతిఒక్కరికి ఫోటోగ్రాఫి భరోసా పథకం వర్తిస్తుందని, ప్రమాదంలో గాయపడ్డ వారికి చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నూతన మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీని ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన మండల అధ్యక్షుడిగా నాగేశ్వరరావు, బుష్ స్టూడియో, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా రామకృష్ణను ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా ఎక్కిరాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులుగా ఏపూరి రాజారావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేవర నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకట్, కమిటీ సభ్యులు ముత్యాల నాగేశ్వరరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బాణాల జనార్ధన్‌రావు, వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాసరావు, ఎం.విజయ్, గద్వాల రవీందర్, బట్ట కృష్ణ, కిషోర్, రామారావు, పలువురు మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ అధికారంలోకి రావడానికి సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి



*వైరా,జులై17,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గుండ్రాతిమడుగు మాజీ సర్పంచ్ బాగం రఘునాధరావు పేరు మీద కాంగ్రేస్ పార్టీ దిమ్మె వద్ద కాంగ్రేస్ జెండాను జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాటానడుతూ వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో కాంగ్రేస్ దిమ్మె కట్టి రానున్న ఎనినకల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇదే ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 20వ వార్డు కాంగ్రేస్ కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మంచి రోజులు రాబోతున్నాయని, అధికారంలో రాగానే ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకోవడం కోసం రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని, గ్యాస్ సిలిండర్ ధర రూ.500లకే అందిస్తామని, వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ.40వేలు ఆర్థిక సహాయంతో భరోసా కల్పిస్తామని, ఇంకా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రేస్ మేనిఫెస్టో రూపొందించి కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడానికి మీరందరూ ఈ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, కన్నెగంటి నగేష్, ఏదునూరి శ్రీను, ఫనితి శ్రీను, పల్లపు కొండలు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్మికుల రాస్తారోకో



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 17*

సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద సోమవారం కారేపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన పంచాయతీ కార్మికులు జెఎసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గత కొన్ని రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడివో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తూ సోమవారం ఖమ్మం -ఇల్లందు రహదారి మార్గంలో కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఖమ్మం -ఇల్లందు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా దర్నానుద్దేశించి ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మెకు ప్రభుత్వ విదానమే కారణమన్నాఉ కార్మికులు అడుగుతున్న డిమాండ్లు న్యాయమైనవేనన్నారు కరోనా కాలంలో అవార్డులిచ్చిన కార్మికులకు వేతనాలు పెంచటంలో ఎందుకు ప్రభుత్వం వెనుకంజ వేస్తుందో తెలియటం లేదన్నారు. మున్సిపాలిటిలలో జీవో నెంబర్ 60 అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలలో ఎందుకు అమలుచేయడం లేదో అన్నారు. పంచాయతీ సిబ్బందికి రూ.19900 వేతనం అందించటంతో పాటు పంచాయతీ వర్కర్లను పర్మినెంటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరేంద్ర, రాకేష్, వై ప్రకాష్, జెఎసి యూనియన్‌సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేటు రిపేర్‌తో వయా కారేపల్లి ద్వారా రాకపోకలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 17*

ఇల్లందు-ఖమ్మం రహదారి మార్గంలో గాందీనగరం రైల్వే స్టేషన్ వద్ద రైల్వే గేటు మరమ్మత్తులు చేపట్టడంతో సోమవారం నుండి వయా కారేపల్లి మీదుగా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ప్రతి నిత యం కారేపల్లి ద్వారా వందలాది మంది ప్రయాణీకులు ఖమ్మం, ఇల్లందు పట్టణాలకు వెళ్తున్న ఆర్టీసి బస్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. కేవలం మాదారం బస్ సర్వీసు తప్ప ఈ మార్గంలో ఆర్టీసి సర్వీసులు తిరగవు. ఆర్టీసి అవసరాలకు మాత్రం వయా కారేపల్లి ద్వారా రహదారి మార్గాన్ని వినియోగించుకుంటుందే కానీ ప్రయాణీకుల ఇబ్బందులను మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. కారేపల్లి క్రాస్‌రోడ్, కారేపల్లి, వయా భాగ్యనగర్ తండా, ఇల్లందు ప్రాంతాలకు ప్రతి రోజు ఆర్టీసి అదనపు బస్ సర్వీసులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

# కబడ్డీ క్రీడాకారుడికి చేయూత



*వైరా,జులై17,ప్రభాతవార్త:*

కొణిజర్ల మండలానికి చెందిన గుగులోతు రాజేష్ అనే క్రీడాకారుడు ప్రాక్టీస్ కోసం కబడ్డీ అకాడమీకి వెళుతున్నందుకు కొణిజర్ల మండలానికి చెందిన పాషాబాయ్

# నా భర్తకు ప్రాణభిక్ష పెట్టండి...!

### భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతల కోసం ఎదురుచూపులు

కల్లూరు, జులై 17, ప్రభాతవార్త

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబంలో ఆర్ధిక సంక్షోభం ఏర్పడితే వారి అవస్థలు వర్ణనాతీతం. కుటుంబ సభ్యుల భవిష్యత్తు భద్రత ఇంటి యజమానిపై ఆధారపడి ఉంటుంది. ఇంటి యజమాని అచేతన స్థితిలో ఉంటే ఆ కుటుంబ పరిస్థితి భగవంతుడికెరుక. అటువంటి దుర్భరమైన స్థితి మండల కేంద్రంలోని శాంతినగర్‌లో చోటు చేసుకుంది. 32 ఏళ్ళకే తన భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారి, మృత్యువుతో పోరాడుతున్నాడు. తన కళ్ళెదుటే కుటుంబం ఆర్ధిక స్థితిగతులతో అవస్థలు పడుతున్నా తానేమి చేయలేక ధీనంగా ఎదురుచూస్తున్నాడు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిస్తాడనుకున్న భర్త అనారోగ్యంతో అవస్థ పడుతుంటే తన ఆరోగ్యాన్ని కాపాడుకోలేని ఆర్ధిక స్థితి తనని దాతల సహాయం కోసం ఎదురుచూస్తూ తన భర్తకు ప్రాణభిక్ష పెట్టడంటూ రోధిస్తుంది. కట్టుకున్న భర్త చనిపోయాడు. వయస్సై పోయిన తల్లికి ఎదిగొచ్చిన కొడుకు అండగా ఉంటాడనుకుంటే వైద్యం లేనిదే కొడుకు బ్రతకటం కష్టమేనని తెలిసి మనోవేదనతో కృంగిపోతున్న తల్లి ఆర్తనాదాలు. షుగర్, బీపి వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తన పరిస్థితే



అగమ్య గోచరంగా ఉంటే కొడుకు కుటుంబం ఏమైపోతుందోనని ఆయుష్‌ను కూడగట్టుకుని జీవిస్తుంది. ఎటు చూసినా ఆర్ధిక సంక్షోభమే. ఆ కుటుంబానికి దాతల సహాయం అవసరం. అటువంటి దీన స్థితిలో శాంతినగర్‌కు చెందిన మాతిపోగు రవి (32) కుటుంబం. రవికి భార్య సరస్వతి, ఇద్దరు పిల్లలు కుమార్తె సుస్మిత (12), కుమారుడు విశ్వంత్ (09) వీరితో పాటు తన తల్లి మరియమ్మ (60) తనపై ఆధారపడిన కుటుంబం. తాపీ, రైస్ మిల్లులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురవుతుండటంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోగా తక్షణమే ఖమ్మం వైద్యశాలకు వెళ్ళమని చెప్పడంతో అక్కడ వైద్యులు పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పాడైపోయాయని, డయాలసిస్ చేస్తేనే బ్రతుకుతాడని లేకపోతే కష్టమేనని తేల్చి చెప్పడంతో తన శాయశక్తుల వడ్డీలకు మూడు లక్షలకు పైగా తెచ్చి తన భర్తను బ్రతికించుకునే ప్రయత్నం చేసింది. 15 రోజుల పాటు హాస్పటల్లో ఉండి చేయించి చివరకు తన వద్ద డబ్బులు లేకపోవడంతో ఇంటికి తీసుకురావడం జరిగింది. తనకు తెలిసిన వారి సమాచారంతో తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ చేయిస్తున్నాని కానీ రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలి. ఒక వైపు అనారోగ్యంతో ఉన్న తన అత్తను చూసుకుంటూ, మరో వైపు పిల్లలను చక్కదిద్దుకుంటూ, భర్త వైద్యం కోసం వెళ్ళాల్సి రావడంతో ఇంట్లో తినడానికి తిండి కూడా లేక ఆటోలకు ఛార్జీల్లేక నరకం అనుభవిస్తున్నానని వాపోయింది. వైద్యం చేయించకపోతే తన భర్త ఏమైపోతాడోనని భయభ్రాంతులకు గురై చేతకాని దీనస్థితిలో నా భర్తకు ప్రాణభిక్ష పెట్టండి, నా కుటుంబాన్ని ఆదుకోండంటూ ఆర్ధిక సహాయం కోసం ఎదురుచూస్తుంది. ఇంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మాతిపోగు రవి కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలని దాతలను ఆశ్రయిస్తుంది. ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరుకుంటూ ఆర్ధిక సహాయం చేయదలిచిన వారు 72889 52808ను సంప్రదించాలని కోరారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత టీఆర్ఎస్‌దే

*- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన హడావుడి నేడు ఏమైంది..?-తమ ఆందోళన ద్వారానే 24 గంటల ఉచిత విద్యుత్....*

### డాక్టర్ మట్టా దయానంద్...

తల్లాడ, జులై 17, ప్రభాతవార్త

నిన్నటివరకు స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రదర్శన జీవం పోసినట్లయింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి ఇంటి నుండి నారాయణపురం మీదుగా ప్రదర్శన రింగ్ రోడ్ సెంటర్‌కు చేరుకుంది. ప్రదర్శనలో భాగంగా మట్టా దయానంద్, సతీమణి రాగమయి ప్రజలకు అభివాదం చేసుకుంటూ, కరపత్రాలు పంచుతూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్ సెంటర్లో రాస్తా రోకో చేయటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ప్రదర్శనలో కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్‌రెడ్డికి మద్ధతుగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసంచేసిందని, నియోజకవర్గంలో 4500 కుటుంబాలుండగా,





కేవలం 100 మందికి మాత్రమే దళితబంధు ఇచ్చిందని, రెండో విడత యాదవులచే రూ. 10 వేలు డిడి తీసుకుని నేటి వరకు గొర్రెలు పంపిణీ చేయలేదని, జనాభా అధికంగా ఉన్న బీసీలకు బీసీ బంధు అని చెప్పి, గ్రామానికి ఒకటో రెండో ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ధ్వజమెత్తారు. అలాగే డబుల్ బెడ్రూంల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, దళిత నియోజకవర్గంలో నేటి వరకు దళిత భవన్ లేకుండా పోవడం బాధాకరం అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరని, గతంలో శాసనసభ్యులు ప్రతిపక్షంలో ఉండగా, కేసీఆర్ విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన సండ్ర నేడు అధికార పార్టీలో చేరాక సండ్ర గొంతు మూగపోయిందా అని దయానంద్ ప్రశ్నించారు. ఇటీవల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి లబ్ది పొందాలని చూస్తున్న టీఆర్ఎస్‌కు తమ ఆందోళన ద్వారా విద్యుత్ సబ్ స్టేషన్ల వద్దకు వెళ్ళి రికార్డులు పరిశీలించడంతో 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తున్నారని, ఇది కాంగ్రెస్ విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, పైడిపల్లి రవి, మర్సకట్ల బాబూరావు, కోసూరి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, సరికొండ అప్పలరాజు, నున్నా రామకృష్ణ, దీవెల కృష్ణయ్య, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వడ్డే రామారావు, దగ్గుల నాగిరెడ్డి, కటికి కిరణ్, చిత్తలూరి రమేష్ తదితరులు




### సండ్రను కలిసిన గ్రామపంచాయతీ సిబ్బంది



పెనుబల్లి, జులై 17, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన గ్రామపంచాయితీ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర సానుకూలంగా స్పందించారు.

### పంచాయితీ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



తల్లాడ, జులై 17, ప్రభాతవార్త

గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తల్లాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద జిపి వర్కర్ల సమ్మె శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించి, సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లను పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జీఓ నెం. 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆదాయమున్న పంచాయితీలలో వేతనాల పెంపుకు అనుమతివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, మూతి కుమార్ నాయక్, భాస్కర్, ప్రభాకర్, శ్రీహరి, కృష్ణ, కృష్ణారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, డి. వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, రాములు, టి. వేలాద్రి, రామకృష్ణ, దురిశెట్టి కృష్ణ, కోట మురళి, సత్య, నవీన్, రామకృష్ణ, దారాల బాబు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

### నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

తల్లాడ, జులై 17, ప్రభాతవార్త

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఉదయం గం. 9.00లకు మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అందరు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కరుణించి మా సమస్యలను పరిష్కరించు తల్లి

నూతనకల్ 17 ప్రభాతవార్త

కరుణించి మా సమస్యలను పరిష్కరించు తల్లి అని సోమవారం గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో దండు మైసమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు నకరికంటి సాంబయ్య మాట్లాడుతూ కెసిఆర్ తన పాలన ముందుకు సాగడానికి యజ్ఞాలు, యాగాలు చేశారని కెసిఆర్ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను పట్టించుకోక పోవడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గత 12 రోజుల నుండి



గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోకపోవడంతో ఏ దిక్కు లేని వారికి దేవుడే దిక్కు అనే విధంగా కార్మికులు నమ్మి కెసిఆర్ ప్రభుత్వంను కరుణించే విధంగా చూడాలని నూతనకల్ మండల గ్రామపంచాయతీ కార్మికులు దండు మైస్మ తల్లి గుడి చుట్టూ తిరుగుతూ దండాలు పెట్టి కొబ్బరి కాయలు కొట్టి వేడు కున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ మాపై కరుణించే విధంగా దండు మైసమ్మ తల్లి చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లను వెట్టిచాకిరి చేయించు కుంటూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని కనీస వేతనాల చట్టంను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల ఉద్యోగాలకు భద్రత లేదని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదని ప్రమాద భీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయ కులు హరిబాబు, సందీప్, వెంకన్న, అచ్చిరెడ్డి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంగీత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్



**కామేపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

బర్లగూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్‌ఘాతంతో మృతి చెందిన మూడు సంగీత కుటుంబాన్ని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాణోత్ వీరునాయక్, ఐక్యవేదిక మండల కో ఆర్డినేటర్ ధరావత్ రాందాస్ మంగళవారం పరామర్శించారు. విద్యుత్ ప్రమాదం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడు రాధా శ్రీనివాస్, చిన్నా, మూడు వినయ్, ధరావత్ రవి, సాయికుమార్, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై దాడికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

**కామేపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

విద్యార్థిపై దాడికి పాల్పడిన అధికారిపై సత్వరమే జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంఆర్‌పిఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వసతి గృహంలో విద్యార్థి పై హెచ్‌డబ్ల్యూవో దాడి చేయడం అమానుషం అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసిన హెచ్‌డబ్ల్యూవో పై చర్యలు తీసుకోవల్సిన సంబంధిత డిడి అతనికే వత్తాసు పలుకుతుండటం అన్యాయం అన్నారు. పైగా విద్యార్థిపై తప్పుడు ఆరోపణ చేస్తూ టీసీ ఇచ్చి పంపించమని ఆదేశించడం ఎంతవరకు సమంజసం అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి ఇతర అధికారిని నియమించి విచారణ చేపట్టి హెచ్‌డబ్ల్యూవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, మామిడాల మోహన్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం తగదు

**కామేపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**



బంగారు తెలంగాణలో గ్రామ పంచాయతీ కార్మికుల బ్రతుకులు దయనీయంగా ఉన్నాయని సిపిఎం జిల్లా నాయకులు దుగ్గికృష్ణ, వింజం నాగభూషణం, మండల కాంగ్రెస్ నాయకులు, పెంజరమడుగు ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, సిపిఎం మండల నాయకులు బదావత్ శ్రీనివాస్, ప్రజాపంథా సంయుక్త మండల కార్యదర్శి ఎన్‌వి రాకేష్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. న్యాయమైన సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ కార్మికులు 12వ రోజు కామేపల్లి ఎంపిడివో కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్ష శిబిరాన్ని వారు సోమవారం సందర్శించారు. వారికి మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీ, రాస్తారోకో కూడా నిర్వహించారు. రోజుల తరబడి సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం బాధకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్ల సంఘం మండల నేతలు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లిఖార్జున్‌రావు, శీలపాక శేషయ్య, కార్మికులు వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పుల దశరద్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, భక్తియా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హాతీరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్, హేమ్లా, ఆనందరావు, అనంతరాములు, పోలేపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి ఉపేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజలింగానికి నివాళులు అర్పించిన ఉన్నం

**నేలకొండపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**



ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్ తండ్రిగారైన రేగూరి రాజలింగం ప్రథమ వర్ధంతిని సోమవారం ఆచార్లగూడెంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ రేగూరి రాజలింగం చిత్రపటం వద్ద నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించిన నేతలు



**నేలకొండపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

కారంచేడు మాదిగ అమరవీరుల 38వ సంస్మరణ దినంను సోమవారం నేలకొండపల్లి నందు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అమరులైన మాదిగ వీరులకు పలువురు దళిత సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పి.సాలయ్య, పి.వినయ్, కొండ నాగరాజు, బొజ్జ వినయ్, శివ, శేఖర్, దిషిందర్, అర్జున్, శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ పై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి



**తిరుమలాయపాలెం, జూలై 17, (ప్రభాతవార్త):**

గ్రామ పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, గ్రామ పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్మికుల సమ్మెకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కార్మికులపై ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి గ్రామ పంచాయితీ సిబ్బంది అంటే అంత నిర్లక్ష్యం ఏమిటి...? అవసరమైతే కాంగ్రెస్ పార్టీ తరుపున పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తమ భుజాలపై వేసుకొని రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ అధికార ప్రతినిధి మది శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శేఖర్‌గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, జూలకంటి సాగర్‌రెడ్డి, పొట్ల కిరణ్, నాగేశ్వరరావు, లింగయ్య, ఎంపీటీసీ పాషానాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీను, రమణ, భద్రు, దేవేందర్, వెంకన్న, మల్లయ్య, అంజయ్య, రాజేందర్ ఆశీర్వాదం, ఖాదర్, శంకర్, మధార్, ఉపేందర్, ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, యూత్ కాంగ్రెస్ మండల నాగుల్‌మీరా, రాజేందర్, సాయి, వేణు, ప్రసాద్, పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని బొడ్రాయికి జలాభిషేకం

**కోదాడ టౌన్, (ప్రభాతవార్త)**

వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ పట్టణ ప్రజలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జలాభిషేకం నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో అన్నదాతలు, అన్ని వర్గాల ప్రజలు నిరాశతో ఉండడంతో పట్టణ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బిందెలతో నీళ్లు తీసుకువచ్చి జలాభిషేకాలు చేశారు. వరుణ దేవుడు కరుణించాలంటూ బొడ్రాయికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ బొడ్రాయికి మొక్కుకున్నారు.




## పంచాయతీ కార్మికులు ధర్నా



**నేలకొండపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరవధికదీక్ష సమ్మెలో భాగంగా పన్నెండవ రోజైన సోమవారం నేలకొండపల్లి లోని పిఏస్సార్ సెంటర్ నందు గల ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై గ్రామ పంచాయతీ కార్మికులు నినాదాలు చేస్తూ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని వారు నినాదాలు చేసారు. ఈ ధర్నా, రాస్తారోకో వలన ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిల్చి పోయాయి. ఈ ఆందోళనా కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్.కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, గండారపు సైదయ్య, సుధాకర్, కొలికపొంగు వీరబాబు, ఉస్మాన్, అనూష, బాబు, వీరయ్య, బుచ్చిరాములు, భూక్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ రైతు భాందవుడు: వద్దిరాజు

### -రైతులకు నష్టం జరగకుండా కృషి చేస్తా



**నేలకొండపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు బాంధవులని, కేసిఆర్ సుపరిపాలనలో రైతులకు ఎటువంటి నష్టం జరగదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వెల్లడించారు. పాపడ్‌పల్లి-జాన్‌పహాడ్-మిర్యాలగూడ ప్రతిపాదిత రైల్వేలైన్ అలైన్మెంట్ మార్చాలని కోరుతూ నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ముదిగొండ మండలాలకు చెందిన రైతులు సోమవారం ఖమ్మం నగరం నందు తనను కల్సి వినతిపత్రం అందచేయగా స్పందించిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర పై విధంగా వ్యాఖ్యానించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపిలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారధిలతో కల్సి వెళ్ళి ప్రతిపాదిత రైల్వేలైన్ అలైన్మెంట్ వలన బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులకు జరిగే నష్టంను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పక్షపాతి అని ఆయన చెప్పారు. ఎంపి వద్దిరాజు రవిచంద్రను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రైతు ప్రతినిధులు సాధిక్‌అలీ, వల్లూరి పట్టాభి, గుర్రం అచ్చయ్య, పుచ్చకాయల సుధాకర్, ఎడ్లపల్లి వెంకట్రామయ్య, కట్టెకోల నాగేశ్వరరావుతో పాటు మరొక 80మంది రైతులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**-ఇప్పటివరకు ఖమ్మం నియోజకవర్గంలో 8460 చెక్కులకు రూ.79.67 కోట్ల పంపిణీ**





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాలోల్ల వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా మనురైన 34 మంది లబ్ధిదారులకు గాను రూ.34.03లక్షల చెక్కులను, చీరలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా నేటి వరకు నియోజకవర్గంలో 8460 చెక్కులను గాను రూ.79.67 కోట్లు పంపిణీ చేశామన్నారు.




## ముఖ్యమంత్రి మాటలు నీటిపై రాతలు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**
పొంగులేటి తెల్లం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. భద్రాచలంలో గతేడాది సంభవించిన వరదల నేపథ్యంలో ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ వెయ్యి కోట్లు ప్రకటించి నేటికి సరిగ్గా ఏడాది కావస్తుందని, 2015లో భద్రాచలం ప్రాంతం, రామాలయం అభివృద్ధి కొరకు 100 కోట్లు ప్రకటించారు. కానీ నేటికి ఒక్క రూపాయి విడుదల చేయ్యలేదని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి వరదల నుంచి ఈ ప్రాంతాన్ని రక్షించే విధంగా పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పొంగులేటి మండల బాధ్యులు రత్నం రమాకాంత్, బాంబోతుల రాజీవ్, ఎండీ.నవాబ్, రత్నం రజినీకాంత్, ట్రేడ్ యూనియన్ నాయకులు చుక్క సుధాకర్, మహిళా నాయకురాలు జాస్తి గంగా భారతి, పిట్టల లక్ష్మి కాంతం, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.



## నిషేధిత గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శ్రీకాంత్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా డొంకరాయి, ఆంధ్ర ఒరిస్సా బోర్డర్‌కు చెందిన ఆదినారాయణ మోటార్ సైకిల్‌పై 16 కలోల గంజాయినీ ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని డొంకరాయి వద్ద కొనుగోలు చేసి కొత్తగూడెంలో అమ్మటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. గంజాయి విలువ రూ.3.20లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పారిశుధ్య కార్మికులు కనీస పనికి వేతనం చట్టం కింద రూ.19వేల కనీస వేతనం వారికి కావాలని వారు న్యాయమైన డిమాండ్ల కొరకు వారు చేస్తున్న సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరోనా లాంటి వ్యక్తిగత పరిస్థితుల్లో వారి కుటుంబాన్ని వదిలి పారిశుద్ధ కార్మికులు ముందుండి ప్రజల కోసం పనిచేశారని, అట్లాంటి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షనమే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఆడవాళ్ళ వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, సరేళ్ళ వెంకటేష్, రాసమల రాము, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎండి.నవాబ్, కొత్త నిఖిల్, సిద్ధి గణేష్, కారుమంచి సతీష్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరధ మంచినీరు వెంటనే ఎస్టీ కాలనీకి, పాతూరుకు అందించాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
మంచినీళ్లు దొరకక గొంతేండిపోతున్న ఇరవైండి ఎస్టీ కాలనీ, పాతూరు ప్రజలు సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో సమస్యలు తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మిషన్ భగీరధ ఇంటింటికి పైపులైను పాతూరు, ఎస్టీ కాలనీలో రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి మంచినీరు ఫీల్టర్ శుద్ధి పరచకుండా డైరెక్ట్‌గా గోదావరి నీళ్లు ఇస్తున్నారని, ఆ మురికి నీళ్ల ప్రజలు, తాగుతడం, వాడడం జరుగుతుందన్నారు. ఆ వాటర్ వల్ల మలేరియా, డెంగ్యూ ఇతర జరాలు కూడా వ్యాపించే పరిస్థితి ఇరవైండిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిసి పిఎస్‌పిడి గోదావరి వాటర్ ఫీల్టర్ చేసిన వాటర్ అందించాలని అన్నారు. మిషన్ భగీరధ మంచినీరు వెంటనే ఎస్టీ కాలనీకి, పాతూరుకు అందించాలని డిమాండ్ చేస్తూ, అట్లా ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజలను సమీకూర్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కనితి శంకర్, సభ్యులు నూప్ప సుబ్బయ్య, తాటి వెంకటేశ్వర్లు, ఇర్ప నాగరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్: 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్: 90591 02555